


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 14-08-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 315 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ప్రజలకు నీటి భద్రత ఇవ్వాలి

### నీరు-ప్రగతి, వ్యవసాయంపై టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతిః గత 3 రోజులుగా వర్షాలు బాగా పడుతున్నాయి. అయినా ఇంకా 14%లోటు వర్షపాతం ఉంది. 8 జిల్లాలలో వర్షపాతం లోటు ఉంది. ప్రతిఏటా జులైలో వర్షాలు తగ్గడం, ఆగస్టులో మళ్లీ పెరగడం చూస్తున్నాం. ప్రజలకు నీటి భద్రత ఇవ్వాలి. ఉపరితల జలాలు, భూగర్భజలాలు సద్వినియోగం చేసుకోవాలి. సమర్ధ నీటి నిర్వహణ ద్వారా నీటి కొరత అధిగమించాలి.

రిజర్వాయర్లకు 40% నీటి చేరిక ఉంది. శ్రీశైలంకు లక్ష క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. నాగార్జున సాగర్, శ్రీశైలం జలాశయాలకు ఇంకా 210 టిఎంసిలు రావాలి. చిన్ననీటి పారుదలలో 204 టిఎంసిలకు గాను 23%మాత్రమే నీటి చేరిక ఉంది.

వంశధార ఫేజ్ 2, స్టేజి 2 పనులు వేగంగా జరుగుతున్నాయి. హీరమండలం రిజర్వాయర్ వరకు పనులు పూర్తిచేశారు. వంశధార వరదజలాలు 4వేల క్యూసెక్కులు సైడ్ వేయర్ ద్వారా హీరమండలం రిజర్వాయర్ కు చేరుతున్నాయి. హీర మండలంలో 5 టిఎంసీలు పెడతాం. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ పనులు పూర్తిచేశారు. రూ.422కోట్ల పరిహారం రైతులకు అందించారు. శ్రీకాకుళం జిల్లా అధికారులకు, జలవనరుల శాఖ యంత్రాంగానికి అభినందనలు. కీలకమైన మైలురాయిని తరువాయి 2లో..

# పార్టీ మారినవారిపై అనర్హత వేటు వేయాలి

### ఫిరాయింపులు నైతికం కాదు .. ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



ఢిల్లీ: ఉపరాష్ట్రపతిగా ఏడాది పూర్తయిన సందర్భంగా మీడియా ప్రతినిధులతో వెంకయ్యనాయుడు చిట్‌చాట్ నిర్వహించారు. పని లేకుండా ఖాళీగా ఉండలేను. పని చేస్తూ ఉండడాన్నే ఎంజాయ్ చేస్తా. పార్టీ మారిన

## ఉత్తరాంధ్రలో జననేత

# తొలి అడుగు నేడే

### ఉత్తరాంధ్ర సమస్యలపై సమరశంఖం పూరించనున్న జగన్

### స్వాగతం పలికేందుకు సిద్ధమైన వైకాపా నేతలు

### జగన్ రాకకు ముమ్మరంగా ఏర్పాట్లు పూర్తి

### అన్న అడుగులో అడుగేయడానికి సిద్ధమౌతున్న నేతలు



విశాఖపట్నం : వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేటి పాలకుల నియంత పోకడలను ప్రజలకు వివరిస్తూ, రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు ప్రజా సంకల్ప యాత్ర పేరుతో రాష్ట్రం నలుమూలలా పాదయాత్ర చేస్తున్న విషయం తరువాయి 2లో..

# లోక్‌సభ మాజీ స్పీకర్ సోమ్‌నాథ్ ఛటర్జీ కన్నుమూత



కోల్‌కతా: లోక్‌సభ మాజీ స్పీకర్ సోమనాథ్ ఛటర్జీ(89) కన్నుమూశారు. కోల్‌కతాలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన సోమవారం ఉదయం కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న ఛటర్జీ 40 రోజుల క్రితం మెదడులో నరాలు చిట్లిపోవడంతో పక్షవాతానికి గురై ఆసుపత్రిలో చేరారు. మూడ్రోజుల తరువాత పరిస్థితి మెరుగవడంతో డిశ్చార్జి అయ్యారు. మళ్లీ మంగళవారం ఆసుపత్రిలో చేరారు. ఈ క్రమంలోనే ఆదివారం ఉదయం ఆయనకు స్వల్పంగా గుండెపోటు వచ్చింది. దీంతో వైద్యులు ఆయనకు కృత్రిమ శ్వాసపై ఉంచి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు.

**పదిసార్లు లోక్‌సభ ఎంపీగా...**

1968లో సీపీఎం కార్యకర్తగా ప్రజాజీవితంలో తరువాయి 2లో..

# డీఎంకేలో రాజకీయ రగడ

- ప్రారంభమైన అన్నదమ్ముల పోరు
- అధ్యక్ష పదవికి నాదేనన్న అళగిరి
- కాదు.. కాదు.. అధికారం నాదే స్టాలిన్



దిల్లీ: డీఎంకే అధినేత కరుణానిధి మరణించి వారం రోజులైనా గడవక ముందే ఆ పార్టీలో రాజకీయ రగడ మొదలైంది. అన్నదమ్ముల మధ్య అధికార పోరు ప్రారంభమైంది. పార్టీ అధ్యక్ష పదవికి తానే అర్హుడనని కరుణానిధి పెద్ద కుమారుడు అళగిరి అన్నారు. సోమవారం చెన్నైలోని మెరీనా బీచ్‌లో తండ్రి సమాధి వద్ద నివాళులర్పించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. పార్టీ క్యాడర్ మద్దతు తనకే ఉందని వెల్లడించారు. నా తండ్రి నిజమైన సన్నిహితులంతా నా వైపే ఉన్నారు. తమిళనాడులో పార్టీ మద్దతుదారులంతా నాతోనే ఉన్నారు. సమయం వచ్చినప్పుడు తగిన సమాధానం చెప్తాను. ఇప్పుడు నేను చెప్పాలనుకుంటున్నది అదే. జరుగుతున్న పరిణామాల పట్ల నేను ఎంతో బాధపడ్డాను అని అన్నారు.

తన తమ్ముడు స్టాలిన్‌పైనా అళగిరి విమర్శలు చేశారు. స్టాలిన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు.. కానీ వర్క్ చేయడం లేదని ఆరోపించారు. స్టాలిన్ పార్టీ నడుపుతున్న తీరు పట్ల తనకు ఏమాత్రం సంతోషం లేదని అన్నారు. పార్టీ క్యాడర్ తనకే మద్దతిస్తోందని చెప్పారు. పార్టీలో జరుగుతున్నవి సరిగ్గా లేవని, ఈ విషయం గతంలో చెప్పడానికి ప్రయత్నించానని, కానీ కరుణానిధి స్టాలిన్‌కు వ్యతిరేకంగా మాట్లాడొద్దని తరువాయి 2లో..

# పిడికిలి మన గుర్తు

### సమాజంలో అందరి ఐక్యతకు చిహ్నం జనసేన అధినేత పవన్ కల్యాణ్



నిడదవోలు: జనసేన పోరాట యాత్రలో భాగంగా సోమవారం నిడదవోలులో జరిగిన బహిరంగ సభలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ తరువాయి 2లో..







## కేంద్రం, రాష్ట్రంలో

# అధికారం మాదే

- అభయహస్తం, పావలా వడ్డీ రుణాలు పునరుద్ధరిస్తాం
- మోదీ, కేసీఆర్ ప్రభుత్వాలపై విమర్శలు
- క్లాసిక్ కన్వెన్షన్ సెంటర్‌లో మహిళలతో ముఖాముఖి
- కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ



హైదరాబాద్: రానున్న ఎన్నికల్లో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ధీమా వ్యక్తంచేశారు. తాము అధికారంలోకి రాగానే అభయహస్తం పింఛను పథకం, మహిళా తరువాయి 2లో..



# అగ్రిగోల్డ్ బాధితులకు అండగా వైసీపీ



అనకాపల్లి : అగ్రిగోల్డ్ బాధితులకు వైసిపి పార్టీ అండగ నిలుస్తుందని ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు మామిడి నూకరాజు తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు అందవలసిన సొమ్ము ఆఘమేఘాలమీదా అందిస్తాం మీ సేవలో అర్జీలు పెట్టుకోండి వాటిని సమీప పోలీస్ స్టేషన్కి అందించామని సంవత్సరం పై కావస్తున్నా నేటికీ కనుసుపుమేరకణబలేదు అగ్రిగోల్డ్ సొమ్ము టి డి పి నాయకుల అడ్డాలో ఉంటె అది ప్రజలకు ఏవిధంగా అందుతాది చంద్రబాబు 2019ఎన్నికలకు కావాల్సిన సొమ్ముని అగ్రిగోల్డే ఈసందర్భంగా అగ్రిగోల్డ్ బాధితులకు ఒక్కటేమనవి తక్షణమే మీసోమ్మును రాబట్టుకోలేకపోతే మోసాల చంద్రబాబు సియం కాలంలో ఒక్కరూపాయి కూడా రాదు నష్టపోయిన వ్యక్తి పోరాడితేనే పోయిననష్టని సాదించుకోగలడు యాసిస్తే నష్టమేకలుగుతుంది కనుక అగ్రి బాధితుల పోరాటానికి వై యస్ ఆర్ సిపి అందగాఉంటుంది మామిడి నూకరాను పట్టణ యస్సి సెల్ అధ్యక్షులు వై యస్ ఆర్సి పినాయకులు పాల్గొన్నారు.

# జనం గుండెలను పాట హత్తుకుంటుంది

గండ్రేటి గౌరినాయుడు



**చిత్రగీతాన్ని ఆవిష్కరిస్తున్న ప్రజాకవి వంగపండు, తదితర ప్రముఖులు**

విజయనగరం: మహనీయుల త్యాగనిరతిని దశదిశలా కీర్తించే విధంగా పాటను జనం గుండెల్లో హత్తుకునేలా ప్రసిద్ధ కవి గంట్యాడ గౌరినాయుడు రాసారని ప్రముఖ జానపద కళాకారుడు, ప్రజాకవి వంగపండు ప్రసాదరావు అన్నారు. డాక్టర్ పి.వి.జి.రాజు కళావేదిక ఆధ్వ ర్యంలో సోమవారం సుజాత విద్యాసంస్థల కార్యా లయంలో గౌరునాయుడు రాసిన "పాడుదామా స్వేచ్ఛాగీతం' చిత్ర గీతాన్ని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వంగపండు ప్రసాద రావు మాట్లాడుతూ ....

ఈ గీతాన్ని రేలారేలా దర్శకులు సురేష్‌బాబు విజయనగరం జిల్లా కళాకారులతోజానకీరామ్ పాడగా చిత్రీకరిం చారు. యువతరం నాటి త్యాగాలను మరవకూడదని హితవు పలికారు. పాటను విడుదల చేసిన పోలీసుకళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ గడిచిర రరెండు దశాబ్దాలుగా ఉద్యోరీత్య తాను ఈ జిల్లాలో ప్రజల సంప్ర దాయాలను చూసి ఆకర్షితు డనయ్యానని అన్నారు. ఎంతో గొప్ప సాహిత్యం పుట్టిం దని.. దానికి తగ్గ కళాకారులు, రచయితలు కూడా ఉన్నారని కొనియాడారు. రెండున్నర దశాబ్దాల క్రితం ఈ పాటను రాసానని.. దాని ఆదరణ నానాటికి పెరుగు తన్నాదని తెలిపారు. భావితరాలకు స్ఫూర్తి నందించే విధంగా రచనలు చేయాలన్న నా సంకల్పానికి బలం ఇచ్చిందని కవి, రచయిత గౌరినాయుడు తెలిపార. సభకు లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అధ్యక్షత వహించారు. సాహితీస్రవంతి అధ్యక్షులు చీకటి దివాకర్, విద్యాసంస్థల డైరక్టర్ బి.ఎ.రావు, రేలరేల దర్శకులు సురేష్‌బాబు వేదిక కార్యదర్శి కె. సునీల్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీక్షేత్రంలో

# గోదాదేవి జయంతి వేడుకలు



విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంక టేశ్వరస్వామి దేవాలయంలో పుబ్బా నక్షత్రాన్ని పురస్కరిం చుకుని గోదాదేవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీ నరసింహాచార్యులు, చామర్తి రమేష్ ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ గోదాదేవికి, పంచామృతాభిషేకాలు, కుంకు మార్చన, ప్రత్యేక పూజలు గావించారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు,నీరజ, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ సభ్యత్వ నమోదుకి

# కార్యకర్తలు కృషి చేయాలి



అనకాపల్లి : రాష్ట్రంలో జనసేన పార్టీకి అతితక్కువ సమయంలోనే 30 లక్షల సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని, జనసేన పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ శివశంకర్ అన్నారు. పట్టణంలో జనసేన పార్టీకార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కార్యకర్తలు అందరూపాల్గొని సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు సీతారం, పివి ఎస్ఎస్‌రాజు, వేలం నూకరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నేడు జేడీ రాక

అనకాపల్లి : సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ మంగళవారం అనకాపల్లి విచ్చేస్తున్నారు. ఈసందర్భంగా ఆర్ఎఆర్ఎస్‌లో రైతులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో కోరారు.



పివిజెఅర్‌కు

# అయ్యన్న ఓదార్పు

అనకాపల్లి : ప్రముఖ పారిశ్రామిక వేత్త పీలా వెంకట జగ్గారావు బార్య మృతి చెందారు. గవరపాలెం స్మశాన వాటికలో అంత్య క్రియలు జరిగాయి. విషయం తెలుసుకున్న మంత్రి అయ్యన్న పాత్రుడు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, శాశన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ, దాడిరత్నాకర్, మళ్ల సాంబశివరావు కొణతాల జగన్ కడిమిశెట్టి రాంజీ, తదితరులు పరామర్శించారు. అనారోగ్యంతో కొంత కాలంగా బాదపడుతున్న అమె తన నివాశంలో శనివారం తుది శ్వాస విడిచారు.దీంతో గవర పాలెం ప్రాంతంలో విశాదచాయలు అలముకున్నాయి. పెద్దఎత్తున కుటుంబీకులు అబిమానులు తరలివచ్చారు. నివాళులు అర్పించారు.

# తెలుగు తమ్ముళ్ళ అవినీతిపై స్పందించండి

**సమావేశంలో మాట్లాడుతున్న చిన్నశ్రీను**



విజయనగరం: జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాలో నెలకొన్న దుర్భర దారిద్ర్య పరిస్థితులు, తెలుగు తమ్ముళ్ల అవినీతిపై స్పందించాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు కోరారు. సోమవారం స్థానిక సత్యా కార్యా లయంలో జరిగిన విలేఖరుల సమావేశములో ఆయన మాట్లాడారు. జిల్లాలో సకాలంలో ప్రజలకు వైద్యంమందక, వైద్యులు , మందులు అందుబాటులో లేక ప్రజలు రోగాలు బారిన పడి మరణిస్తున్న సంఘటనలపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇటీవల సాలూరు మండలంలోని గిరిజన గ్రామమునుండి రోగిని డోలీపై సుమారు 12 కి॥మీ॥ నడిచి తీసుకొని వచ్చిన సంఘటన జాతీయ మానవ హక్కుల సంఘం స్పందించడం జిల్లాలో ప్రభుత్వ ఆరోగ్య సేవలకు నిదర్శనంగా పేర్కొన వచ్చునని శ్రీనివాసరావు తెలిపారు.కొమరాడ, గరివిడి మండలాలలో డెంగ్యూ బారిన పడి ఇరువురు మరణించిన ఘటన విచారకరమన్నారు. ప్రజలకు వైద్యం అందకపోవడంపై అధికారులను ప్రశ్నిస్తే మందుల కొరత, కొందరు వైద్యులు ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్లిపోయారని చెపుతున్నారు. తక్షణమే సరిపడ వైద్యులు, మందులు జిల్లాకు అందించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు. అదేసమయంలో హెల్తు ఎమర్జెన్సీని ప్రకటించాలని కోరారు. జిల్లాలో కరువు పరిస్థితులు తాండ విస్తున్నప్పటికి ప్రభుత్వం కరువుమండలాలు ప్రకటించక పోవడం శోచనీయమని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, సాగునీరు అందక వారు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం రైతుల సమస్యలుపై చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో బృహత్తర పథకాలైన తోటపల్లి, జంఝావతి, వెంగళరాయ, తారకరామ వంటి జలాశయాలు పూర్తికానందున రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. తోటపల్లి కాలువనుండి వచ్చేనీటిని చెరువులకు మళ్లించడం విరుద్ధం కాగా మళ్లిస్తున్నందున రైతులకు నీరు అందడం లేదన్నారు. నీటి ప్రాజెక్టులకు ఇప్పటికి 1700 ఎకారాలు భూసేకరణ జరగవలసి ఉందని అధికారులు చెప్పడం ప్రభుత్వంనకు ప్రాజెక్టులు పూర్తి చేయటం బాద్యతగా కనిపించడం లేదన్నారు. విజయనగరం పట్టణ ప్రజలకు త్రాగునీటి కొరకు తారకరామ తీర్థసాగర్ గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంబిస్తే ఈ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పట్టించుకోలేదని శ్రీనివాసరావు విమర్శించారు. ముఖ్యమంత్రి పర్యటన పేరుతో విజయనగరం మ్యున్సిపాల్టీలో మూడుకోట్లు రూపాయలు కేటాయించి గోడలకు రంగులు, కాలువలపై పలకలు వేయడం వంటి పనులలో పూర్తిగా అవినీతి జరిగిందని, దీనిపై ముఖ్యమంత్రి స్పందించని యెడల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవినీతి నిరోధకశాఖ విజిలెన్స్‌లకు పిర్యాదులు చేస్తామన్నారు.జిల్లాకు చెందిన మంత్రి సుజయకృష్ణ రంగారావు, మాజీ కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజులు అవినీతికి జిల్లా బలైపోయిందని, అధికారపార్టీ ఎమ్మెల్యేలు , నాయకులు అవినీతికి అంతులేకుండా పోయిందని శ్రీనివాసరావు అగ్రహం వ్యక్తం చేశారు. చీపురుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతికి కిమిడి మృణాళినిపై స్వంత పార్టీనాయకులే ముఖ్యమంత్రికి పిర్యాదుకు పూనుకోవడం పరిస్థితి ఏమిటో అర్ధమైపోతుందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే భర్తతో పాటు అధికార పార్టీ నాయకులు 39 ఉద్యోగాలు అమ్ముకొని సుమారు కోటిరూపాయలు వసూలుకు పాల్పడ్డారని , ఆర్ఇసిఎస్‌లో కూడా భారీ అవినీతి జరిగిందని శ్రీనివాసరావు ఆరోపించారు. జిల్లాకు చెందిన మంత్రి సుజయకృష్ణ రంగారావు అండతో ఆయన అనుచరులు దేవస్థానం భూములుదోపిడీ చేస్తున్నారన్నారు.జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందని చెప్తున్న ఎమ్మెల్సీ ద్వారపు రెడ్డి జగదీశ్ తన పొరుగనున్న ఎన్‌సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు చెల్లించవలసిన బకాయిలు, పరిశ్రమలు మూతపడ్డ విషయాలను ఆయన మాట్లాడితే బాగుటుందని శ్రీనివాసరావు సలహా ఇచ్చారు. కేంద్రమాజీమంత్రి అశోక్‌గజపతిరాజు మంత్రి సుజయకృష్ణరంగారావులు అవినీతికి జిల్లా బలైపోయిందని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలో అనేక పర్యాయంలు జిల్లా పర్యటనకు వచ్చి ఇచ్చిన హామీలు ఏఒక్కటీ అమలు కాలేదని గిరిజన యూనివర్సిటీ, ప్రభుత్వ వైద్యకళాశాల, భోగాపురం ఎయిర్ పోర్టు వంటివి ఇప్పటికి ఏర్పాటు కాలేదన్నారు. జిల్లాపై ముఖ్యమంత్రికి గల చిన్న చూపు అర్ధమవుతుందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలే అమలు కాకపోవడం వెనుక బడిన ఈ జిల్లాపై ఆయనకు గల చిన్న చూపుగా భావించవలసి వస్తుందని శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి జిల్లాలో గల సమస్యలు, ఆయన ఇచ్చిన హామీలు అమలు, తెలుగుదేశం తమ్ముళ్ల అవినీతిపై స్పందించాలని శ్రీనివాసరావు కోరారు. సమావేశంలో పార్టీనాయకులు పిళ్లా విజయకుమార్, అంబళ్ల శ్రీరాములునాయుడు, అవనాపు విజయ్, గాడు అప్పారావు, పతివాడ సత్యనారాయణ, కర్రోతు నాగేశ్వరరావు , రెడ్డి వెంకటేష్‌లు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## ఉత్తరాంధ్రలో జననేత తొలి అడుగు నేడే

విదితమే. ఇందులో భాగంగా ఉత్తరాంధ్ర జిల్లాలకు ముఖ ద్వారమైన నర్సీ పట్నం నియోజకవర్గం గన్నవరం మెట్టలో నేడు తొలి అడుగు వేస్తున్నారు. ఇందుకు జననేతకు ఘన స్వాగతం పలికేందుకు వైకాపా శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ ప్రజా సంకల్ప యాత్రలో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములై జగన్‌కు మద్దతివ్వాలని వైకాపా నేతలు కోరుతున్నారు. విశాఖ జిల్లాలో జగన్ పాదయాత్రపై వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి జిల్లా ముఖ్య నేతలు, పార్టీ సమన్వయకర్తలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం నుండి యాత్ర ప్రారంభమవుతుంది. గన్నవరం మెట్టలో ప్రారంభమై అక్కడి నుండి శరభవరం, ఎల్లవరం, దొండపేట, ములగపూడి, బెన్నవరం, సయ్యపురెడ్డి పాలెం నుండి నర్సీపట్నం చేరుకుని నర్సీపట్నంలో స్థానిక సమన్వయకర్త పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో జగన్ ప్రసంగించనున్నారు. అనంతరం నర్సీపట్నం మీదుగా పాయకరావుపేట నియోజకవర్గంలోకి ఈ యాత్ర ప్రవేశిస్తుంది. ఈ నియోజకవర్గంలో ఎండపల్లి, సుంకవూరు, కోటవురట్ల, గొట్టివాడ, ములగలోవ, దార్లపూడి, ఏటికొప్పాక మీదుగా యలమంచిలి నియోజకవర్గంలో ప్రవేశిస్తుంది. పులపర్తి, పురుషోత్తపట్నం, రేగుపాలెం, యలమంచిలి, అచ్యుతాపురం, కొండకర్ల జంక్షన్, హరిపాలెం, తిమ్మరాజుపేట, మునగపాక మీదుగా అనకాపల్లి నియోజకవర్గం తుమ్మపాలకు చేరుకుంటుంది. తుమ్మపాల లోని సుగర్ ఫ్యాక్టరీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జగన్ మాట్లాడుతారు. అనంతరం బావులపాడు, మామిడిపాలెం, గంధవరం, వెంకన్నపాలెం మీదుగా చోడవరం నియోజకవర్గంలోకి ఈ యాత్ర ప్రవేశిస్తుంది. గోవాడ, గజపతినగరం, చోడవరం మీదుగా రేవళ్లు, గౌరవరం, కొత్తూరు, ఎ.భీమవరం, పొడుగుపాలెం, ఎ. కోడూరు, సూర్రెడ్డిపాలెం, సింగారెడ్డిపాలెం మీదుగా మాడుగుల నియోజకవర్గానికి చేరుకుంటుంది. కె. కోటపాడు, జోగన్నపాలెం, రామచంద్రపురం మీదుగా పెందుర్తి

నియోజకవర్గానికి చేరుకుంటుంది. గుల్లిపల్లి, సబ్బవరం మీదుగా విశాఖ నగరంలోకి ఈ ప్రజా సంకల్ప యాత్ర చేరుకుంటుంది. అక్కడి నుంచి విశాఖ నగర పరిధిలోకి చేరుకుంటుంది. రూరల్ జిల్లాలో పై నియోజకవర్గాల్లో ఈ యాత్రలో పాల్గొనేందుకు అనకాపల్లి పార్లమెంటరీ అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, అనకాపల్లి పార్లమెంట్ కోఆర్డినేటర్ వరుదు కల్యాణి, రూరల్ నియోజకవర్గాల సమన్వయకర్తలు మరియు నాయకులు భారీ ఏర్పాట్లు చేశారు.

## ప్రజలకు నీటి భద్రత ఇవ్వాలి

అధిగమించారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే ఖరీఫ్‌లో నీటిలభ్యత పెంచాం. ఈ ఏడాది రబీకి హీరమండలం నుంచే నీరు ఇవ్వగలం. ముందస్తు రబీకి రైతులను ప్రోత్సహించాలి.

పరిశ్రమించక పోతే ఏ ప్రాజెక్టు పూర్తికాదు. రైతుల్లో నిరాశా నిస్పృహలు పోగొట్టగలిగాం. ఇచ్ఛాపురం వరకు నీళ్లు తీసుకెళ్లాలి. శ్రీకాకుళంలో వలసలు లేకుండా చేయాలి. వ్యవసాయం పురోగతితో వలసలు అదృశ్యం. సముద్రంలోకి పోయే నీటిని తగ్గించగలిగాం. 150ఏళ్లలో జూన్‌లో నీళ్లివ్వడం కృష్ణాడెల్టాలో చరిత్ర. వర్షాభావం ఉన్నా రిజర్వాయర్లలోకి నీళ్లు చేరడం మన అదృష్టం. రాయలసీమలో వర్షాలు లేవు, అయినా రిజర్వాయర్ల నుంచి నీళ్లు ఇవ్వగలిగాం. అన్ని చెరువులు, సెలయేళ్ల పనులు ముమ్మరం చేయాలి. ఇంకా ప్రారంభం కాని 577కాస్ కేడ్ల పనులు వెంటనే ప్రారంభించాలి.

నరేగాలో 20 కోట్ల పని దినాలకు 15కోట్లు పూర్తి చేశాం. రూ.4వేల కోట్లు నరేగా నిధులు వినియోగించుకున్నాం. ఈ వారంలో వేజ్ ఎక్స్ పెండిచర్ రూ.150 కోట్లు చేశాం. ప్రతివారం ఇలాగే చేస్తే అనుకున్న లక్ష్యాలు చేరుకోగలం. ఉద్యాన పంటల సాగు కోటి ఎకరాలకు చేరాలి. హార్టీకల్చర్ రాబడి మరింతగా పెరగాలి. బిందు, తుంపర్ల సేద్యాన్ని భారీ ఎత్తున ప్రోత్సహించాలి. పాడి పరిశ్రమ, పండ్లతోటల సాగు ద్వారా ఆదాయం మరింత పెరగాలి.

హౌసింగ్ పనులు ముమ్మరం చేయాలి. అక్టోబర్‌కు 3లక్షలు, జనవరికి మరో 3 లక్షల ఇళ్లు పూర్తిచేయాలి. అన్నివ నరులు సమర్ధంగా వినియోగించుకోవాలి. ప్రపంచంలో మన రాష్ట్రం అగ్రగామి కావాలి. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, జలవనరులు, వ్యవసాయం అనుబంధ రంగాలు, గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖల ఉన్నతాధికారులు శశిభూషణ్, రాజశేఖర్, చిరంజీవి చౌదరి,గోపాలకృష్ణ ద్వివేది, జవహర్ రెడ్డి, రామాంజనేయులు, రంజిత్ బాషా, రియల్ టైమ్ గవర్నెన్స్ సీఈవో అహ్మద్ బాబు, ఇస్రో రాజశేఖర్ వివిధ జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ మారినవారిపై అనర్హత వేటు వేయాలి

వారిపై అనర్హత వేటు వేయాలన్నది నా అభిమతం. నా దగ్గరికొచ్చే అనర్హత పిటిషన్లపై వెంటనే చర్య తీసుకున్నా. పార్టీ ఫిరాయింపులు నైతికం కాదని మంత్రిగా ఉన్నప్పుడే చెప్పా. అదే మాటను సీఎంలు చంద్రబాబు, కేసీఆర్ సమక్షంలో కూడా చెప్పా. లోక్‌సభ, అసెంబ్లీ స్పీకర్లు స్పందిస్తారని భావించా.. కానీ అలా జరగలేదు అని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు.

## డీఎంకేలో రాజకీయ రగడ

కోరినందున బహిరంగంగా చెప్పలేదని పేర్కొన్నారు. చెన్నైలోని ఆర్కేనగర్ ఉప ఎన్నికలో డీఎంకేకు డిపాజిట్ కూడా దక్కలేదని, పరిస్థితి అంత ఘోరంగా మారిందని అళగిరి అన్నారు. అళగిరిని నాలుగేళ్ల క్రితమే పార్టీ నుంచి బహిష్కరించారు. కరుణానిధి మరో కుమారుడు స్టాలిన్‌ను డీఎంకే కార్యనిర్వహక అధ్యక్షుడిగా నియమించిన తర్వాత అళగిరి డీఎంకేకు దూరమైన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు కరుణానిధి మృతి నేపథ్యంలో తిరిగి అళగిరిని డీఎంకేలోకి ఆహ్వానించాలని కుటుంబుసభ్యులు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. 2016 శాసన సభ ఎన్నికల్లో డీఎంకే కొద్దిలో అధికార పీఠానికి దూరమైనందున అళగిరి పార్టీలో లేకపోవడమూ ఓ కారణమేనని అభిప్రాయాలు వచ్చాయి. దీంతో స్టాలిన్ కూడా సుముఖంగా నిర్ణయం తీసుకుంటారని ఊహాగానాలు వస్తున్నాయి. పార్టీ సీనియర్ నేతలు అళగిరిని కలిసి మాట్లాడే అవకాశం ఉందని సమాచారం. అయితే రేపు పార్టీ ఎగ్జిక్యూటివ్ సమావేశం జరగనున్న నేపథ్యంలో అళగిరి చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. ఈ సమావేశంలో స్టాలిన్‌ను డీఎంకే అధ్యక్ష పదవికి ప్రతిపాదించే అవకాశం ఉంది. అయితే జనరల్ కౌన్సిల్ మీటింగ్‌లోనే అధ్యక్షుడిని ఎన్నుకుంటామని పార్టీ వర్గాలు వెల్లడించాయి. రేపు జరిగే సమావేశంలో జనరల్ కౌన్సిల్ సమావేశం తేదీని వెల్లడించే అవకాశం ఉంది.

## పిడికిలి మన గుర్తు

కల్యాణ్ ఆ పార్టీ గుర్తును ప్రకటించారు. పిడికిలి జనసేన పార్టీ గుర్తుగా ఆయన పేర్కొన్నారు. సమాజంలో అందరి ఐక్యతకు చిహ్నంగా పిడికిలి ఉంటుందని ఆయన అన్నారు. అన్ని కులాలు, అన్ని మతాలు కలిసికట్టుగా ఉండి బలాన్ని చాటేలా పిడికిలి చూపుతామని ఆయన తెలిపారు.

### లోక్‌సభ మాజీ స్పీకర్ సోమ్‌నాథ్ ఛటర్జీ కన్నుమూత

మమేకమైన ఛటర్జీ అనతికాలంలోనే కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎదిగారు. పదిసార్లు లోక్‌సభ ఎంపీగా సేవలందించారు. యూపీయే హయాంలో 2004 నుంచి 2009 వరకు స్పీకర్‌గా వ్యవహరించారు.

## కేంద్రం, రాష్ట్రంలో అధికారం మాదే

సంఘాలకు పావలా వడ్డీ రుణాలను పునరుద్ధరిస్తామని చెప్పారు. మహిళలను అభివృద్ధిలోకి తీసుకురావడం ఎలాగో కాంగ్రెస్ పార్టీకి మాత్రమే తెలుసని వ్యాఖ్యానించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్ చేరుకున్న ఆయన.. శంషాబాద్‌లోని క్లాసిక్ కన్వెన్షన్ సెంటర్‌లో మహిళా స్వయం సహాయక బృందాలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు.

రెండేళ్లలో ఎన్డీయే ప్రభుత్వం 15 మంది పారిశ్రామికవేత్తలకు రూ.2.5 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిందని, రైతులకు, మహిళలకు స్వయం సహాయక బృందాలకు మాత్రం రుణాలు మాఫీ చేయడం లేదని రాహుల్ ఎద్దేవాచేశారు. దేశం ముందుకు సాగాలంటే మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని అన్నారు. తాము అధికారంలోకి వస్తే బ్యాంకుల ద్వారా డ్వాక్రా మహిళలకు రుణాలు నేరుగా అందించేందుకు ఏర్పాటు చేస్తామని చెప్పారు. డ్వాక్రా మహిళలే ఉద్యోగాలు ఇచ్చేలా స్వయం సాధికారత సాధించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. తెలంగాణలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తంచేశారు. మహిళల రుణాలు, రైతు రుణాలు మాఫీ చేసేందుకు మోదీ, కేసీఆర్ నిరాకరిస్తున్నారని అన్నారు.

అసలైన జీఎస్టీని చూపిస్తాం..

జీఎస్టీ అంటే గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ కాదని, అది గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని రాహుల్ ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒకే విధమైన పన్ను ఉంటుందని, అసలైన జీఎస్టీ అంటే ఏమిటో చూపిస్తుందని చెప్పారు. మహిళలు అభివృద్ధి చెందకుండా దేశం ముందుకు సాగదన్న విషయాన్ని తమ పార్టీ విశ్వసిస్తుందని తెలిపారు. ఇప్పుడున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను పూర్తిగా విస్మరిస్తున్నాయని విమర్శించారు. మహిళలను వంటింటికే పరిమితం చేయాలని చూస్తున్నాయని ఆరోపించారు.

మహిళా సంఘాలకు లక్ష గ్రాంట్: ఉత్తమ్

తాము అధికారంలోకి రాగానే ప్రతి మహిళా సంఘానికి రూ.లక్ష గ్రాంట్ ఇవ్వనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. గడిచిన నాలుగున్నరేళ్లలో తెరాస ప్రభుత్వం మహిళలకు అన్యాయం చేసిందన్నారు. తెరాస మంత్రి వర్గంలో ఒక్కరు కూడా మహిళ లేరని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే మహిళా సంఘాల సభ్యులకు రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తంచేశారు.

విజయభాను

సంపాదకీయం

# ఆర్టికల్ 35 ఏ

రాజ్యాంగంలోని 35 ఏ అధికరణం సుప్రీంకోర్టుకు చేరడం కశ్మీర్‌లో తీవ్ర అలజడికి కారణమైంది. జమ్ముకశ్మీర్ అంతటా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. కశ్మీర్‌లోని ప్రజలకు 35 ఏ చట్టం ప్రకారం దేశంలోని మరే ఇతరులకు లేని ప్రత్యేక హక్కులు ఉండటాన్ని సవాలు చేస్తూ ఢిల్లీలోని ఓ స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై గత సోమవారం నుంచి విచారణ చేపట్టాల్సిన నేపథ్యంలో సుప్రీంకోర్టు నిర్ణయాన్ని నిరసిస్తూ అన్ని వేర్పాటు వాద సంస్థలు, రాజకీయ పార్టీల మద్దతుతో సోమ, మంగళవారం బంద్ జరిగింది. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా తాత్కాలికంగా అమర్‌నాథ్ యాత్ర కూడా రద్దుచేయాల్సి వచ్చింది. నిన్న మొన్నటిదాకా బీజేపీతో చేతులు కలిపి అధికారం నెరిపిన పీడీపీ నేత మెహబూబా ముఫ్తీ కూడా బంద్‌కు మద్దతు ప్రకటించటం ఆశ్చర్యకరమే కాదు, ఆలోచించదగినది. ఎవరు అధికారం చేపట్టినా, ఏయే పార్టీలు పొత్తు పెట్టుకొని పాలనను వండివార్చినా కశ్మీర్ సమస్యను ఒక కొలిక్కి తీసుకురావటంలో అందరూ విఫలమవుతున్న తీరు కనిపిస్తున్నది. కాలం గడుస్తున్న కొద్దీ ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకొని సమస్య పరిష్కారంలో వారిని భాగస్వాములను చేయటానికి బదులు అదిలింపులు, బెదిరింపులతోనే కాలం వెళ్ళబుచ్చటమే కాదు, రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్న తీరు కనిపిస్తున్నది. ఎప్పటికప్పుడు కశ్మీర్ సమస్యను పరిష్కరిస్తామంటూ అధికారం చేపట్టిన ప్రభుత్వాలు సమస్యను పరిష్కరించకపోగా మరింత జటిలం చేస్తున్నాయి. ఆర్టికల్ 35 ఏకు సుదీర్ఘ చరిత్ర ఉన్నది. అదిప్పుడు కొత్తగా వచ్చి సమస్యలు తెచ్చి పెడుతున్నదేమీ కాదు. బ్రిటిష్ పాలనా కాలంలోనే మరెక్కడా లేనివిధంగా కశ్మీర్ ప్రజలకు వారసత్వ భూమి, సంపదపై హక్కులను గుర్తిస్తూ 1927లోనే ప్రత్యేక చట్టానికి రూపకల్పన చేశారు. దాంతో బ్రిటిష్‌వారి పాలనలోనూ కశ్మీర్ ప్రజలు మరెక్కడా లేనివిధంగా ప్రత్యేకతలను, హక్కులను పొందారు. కశ్మీర్ భారత యూనియన్‌లో విలీనమైన తర్వాత, నాడున్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో కశ్మీర్ ప్రజలకున్న ప్రత్యేక హక్కుల కొనసాగింపును రాష్ట్రపతి ఉత్తర్వులతో రాజ్యాంగంలో చేర్చారు. కశ్మీర్ ప్రజలకు ప్రత్యేక హక్కులు కల్పించే ఆర్టికల్ 35 ఏ రాజ్యాంగంలో భాగమైంది. అలాగే జమ్ముకశ్మీర్ శాసనసభకు శాశ్వత నివాసితులను గుర్తించే ప్రత్యేక అధికారం కూడా ఉన్నది. ఈ హక్కు ప్రకారం శాశ్వత నివాసులు మాత్రమే జమ్ము కశ్మీర్‌లో ఆస్తులు కొనుగోలు చేయటానికి, ప్రధానంగా భూ యాజమాన్యం హక్కులు కలిగి ఉండటానికి అర్హులు. వీరే ప్రభుత్వ ఉద్యోగాలు, ఆర్థికసాయం తదితరాలు పొందే వీలుంటుంది. స్థానికేతరులు అయితే వారికి ఎలాంటి ఉద్యోగార్హత లేక పోవటమే కాదు, భూమి కొనుగోలు చేయటానికి, భూమిపై యాజమాన్యపు హక్కు కలిగి ఉండటానికి వీలులేదు. దేశ విభజన నేపథ్యంలో ముందుకువచ్చిన ఈ చట్టంలో దేశం విడిచిపోయినవారి వారసులు రెండు తరాలవారికైనా భూ యాజమాన్య హక్కు ఉంటుంది. దీని ప్రకారం మన దేశంలోనే కాదు, పాకిస్థాన్ పౌరుడిగా ఉన్నప్పటికీ కశ్మీరీలకు కశ్మీర్‌లో భూమి కొనుగోలుచేసే హక్కు కలిగి ఉండటం వివాదాస్పదం అవుతున్నది. అప్పటి రక్షణల ప్రకారం దేశంలోని మిగత రాష్ట్రాల వారు కశ్మీర్ లో భూములు కొనుగోలు చేయటానికీ, ఉద్యోగాలు చేయటానికీ వీలులేదు. ఇలాంటి అంశాల ను చారిత్రక విషయాలుగా పరిగణిస్తూ వర్తమాన సమాజ పురోగతికీ, శాంతికి మెట్లుగా స్వీకరించాలి. కానీ వాటిని నేటి పరిస్థితులకు అన్వయించి భాష్యాలు చెప్పుకొని అశాంతికి ఆజ్యం పోయటం వాంఛనీయం కాదు. కశ్మీర్ అంశాన్ని పదేపదే వివాదాంశం చేసి రాజకీయాలు నెరుపుతున్న బీజేపీ, పీడీపీతో చేతులు కలిపి జమ్ముకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయటం వల్ల కశ్మీర్ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అందరూ ఆశించారు. కనీసం ఆ దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టి అన్ని వర్గాల భాగస్వామ్యంతో చర్చలతో పరిష్కార ప్రక్రియ ప్రారంభమవుతుందని భావించారు. కానీ కేంద్రం ద్విముఖ వ్యూహాన్ని అనుసరించింది. ఇందులో అణిచివేతకు ఇచ్చినంత ప్రాధాన్యం, సమస్య పరిష్కారానికి ఇచ్చిన దాఖలాలు కనిపించలేదు. పీడీపీ-బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తీవ్రవాదం తగ్గకపోగా, మరింత తీవ్రమైంది. భద్రత బలగాలపై రాళ్లు విసిరే స్టోన్‌పెల్టర్ నిరసనోద్యమం ప్రత్యేక పోరాట రూపంగా ముందుకువచ్చింది. పెద్దనోట్ల రద్దుతో స్టోన్‌పెల్టర్స్ నీరుగారిపోతారని ప్రభుత్వం చెప్పింది. కానీ అదేదీ నిజం కాలేదు.

ఈనెల 31వతేదీలోపు చిట్టివలస జూట్ మిల్ కార్మికుల పిఎఫ్, పింఛన్ల జాబితాల వివరాలను

## పిఎఫ్ కార్యాలయానికి పంపించాలి



విశాఖపట్నం: ఈనెల 31వతేదీలోపు చిట్టివలస జూట్ మిల్ కార్మికుల పిఎఫ్, పింఛన్ల జాబితాల వివరాలను పిఎఫ్ కార్యాలయానికి పంపించాలని రాష్ట్ర కార్మికశాఖామంత్రి పితాని సత్యన్నారాయణ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు జూట్ మిల్ యాజమాన్యాన్ని ఆదేశించారు. సోమవారం ప్రభుత్వ అతిధి గృహంలో ఐదు సంఘాల కార్మిక నాయకులు, యాజమాన్యంతో మంత్రులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గత మూడు నెలలుగా చర్చలు నిర్వహిస్తున్నామని, ఈ విషయం లేబర్‌కోర్టులో గత మార్చి నెలలో సెటిల్‌మెంట్ల కోసం పిటిషన్లు దాఖలు చేశారని, లీగల్, ఇల్లీగల్ అన్న విషయం నిర్ణయించడానికి కోర్టులో పెండింగ్ ఉన్నందున ఈ విషయం చర్చిస్తామని తెలిపారు. దీని ఆధారంగా తీసుకుని యాజమాన్యం లాకౌట్‌కు సంబంధించిన జీతభత్యాలు చెల్లించడానికి కొంత సమయం కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జూట్‌మిల్ యజమాని జె.బజోరాయ్, టి.వెంకటరత్నం, జి.లక్ష్మి నరసయ్య, చిట్టివలస జూట్ మిల్ ఐదు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బొద్దపువానిపాలెంలో గ్రామదర్శిని-గ్రామవికాసం

ముఖ్యఅతిథిలుగా ఎంపి అవంతి, ఎమ్మెల్యే బండారు



పరవాడ: పరవాడ మండలంలోని బొద్దపువానిపాలెంగ్రామంలో సోమవారము గ్రామదర్శిని-గ్రామవికాసం అనేకార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిలుగా ఎంపిఅవంతిశ్రీనువాసురావు,ఎమ్మెల్యేబండారుసత్యనారాయణమూర్తి పోల్గోన్నారు. అనంతరము అతిదులు మాట్లడుతూరాష్ట్ర అబివృద్ది ఒక్కటిడివితోనే సాద్యమనిఅన్నారు.ఈకార్యక్రమంలోపరవాడజడ్పిటిసిపైల జగన్నాధరావు,ఎంపిపిమాసవరపుఅప్పలనాయుడు,మాజీసర్పంచ్ బొద్దపునూకరత్నం,ఎంపిటిసి సభ్యులు గొర్లిశ్రీనువాస్ (డాక్టర్ ),మాజీఉపసర్పంచ్ బుగిడిగొవింద, అట్టానన్యాశిఅప్పారావు,మడకరాజులనాయుడు, మండలపార్టిప్రెసిడెంట్ బొండాసన్నిదేముడు మేడిశెట్టి బాలాజీనాయుడు, బుగిడిరమణ, వర్రి పరిదేశినాయుడు మరియు అదికసంఖ్యలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో

ఇన్‌కంటాక్స్ అవగాహన సదస్సు



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో గల ఏటీసీ భవన సమావేశ మందిరంలో సోమవారం ఇన్‌కంటాక్స్ అవగాహన సదస్సును ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ అవగాహన సదస్సులో సీతల్ సరీన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్‌కంటాక్స్ మాట్లాడుతూ ఇన్‌కంటాక్స్ రిటర్న్‌లను సకాలంలో ప్రతి ఒక్కరూ సమర్పించాలని, ఐటి రిటర్న్‌లు తప్పుగా సమర్పించి నట్లయితే వాటిని మరల సరిచేసుకుని ఐటి రిటర్న్లు సమర్పించవచ్చని తెలిపారు. రిటర్న్లు ఏ విధంగా సమర్పించవలెనో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ కార్యక్రమంలో ఏపీఈపీ డీసీఎల్ డైరక్టర్ టి.వి.యస్.చంద్ర శేఖర్ మరియు ఇన్‌కంటాక్స్ ఆఫీసర్లు ఉమా శ్రీనివాస్, ఎం.నాగరాజు, కె.ఎన్.వి.ఎల్. నరసింహం, బి.హెచ్.రామా రావు, ఏపీఈపీడీసీఎల్ సిజిఎంలు పియస్.కుమార్, పి.నాగేశ్వరరావు మరియు కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రన్నభీమా పరిహారం పంపిణీ

భీమునిపట్నం : భీమిలి జోన్ 20వవార్డు బోయి వీదిలో మృతి చెందిన గొరక ఎర్రరాజు బార్య ఈశ్వరమ్మకు చంద్రన్నభీమా తక్షణ సహాయం క్రింద ఐదువేలు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్నభీమా ప్రతీ ఒక్కరూ కట్టాలని తెలిపారు.అలాగే ఎవరికైనా సందేహాలు ఉంటె భీమామిత్ర మీ అందుబాటులో వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు,పి.యోగి, వి.సత్యారావు, గిడుతూరి శ్రీనివాసరావు, దాసరి.వెంకటేష్, తెడ్డు వెంకటలక్ష్మి, స్థానికులు కదిరి ఎల్లాజీ,వాసుపల్లి కొండబాబు, తెడ్డు.రామదాసు, భీమామిత్ర పోతిన.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కవి సమయం

## మలినం లేని మనిషి

మలినం లేని మనిషికి మాధుర్యం చిలికింది
కరాబు లేని మనసుకు ఖరీదు యెంతుంది
నబాబు గారికి 'సలామ్' చేసే మనసుంది
హత్తుకు పోయే మనసుకు
ప్రేమే సమాజ మంటుంది.
తలారులైనా... బికారులైనా...
తపస్సు చేసే మనిషికి ప్రేమతో మనసుంది
కసింత మనసున్నా...
మరింత మనసున్నా...
కబీరు ప్రేమే పరమాత్మ అంటుంది;
కబీరు ప్రేమే లోకంలో ఉంటుంది.
ఖజాన విలువుంది - బోగాలంటుంది
మనసున నిలిచే - దైవం ఏమంది;
భుజాన మోసే మనిషికి - బరువే కానుంది
శ్రమతో మనిషికి - దైవం తోడుంది.
ప్రేమ మనసుతో త్యాగం చేసి,
మనిషే సజీవి ఏసు;
చిరునగవులు చిందించి,
శ్రీ కృష్ణుని ప్రేమే సెలయేరు;
సేవకు శ్రమించి - థెరీస మహతల్లి
పునీత పుడమిన పుట్టిన భాగ్యం - ప్రేమను చూపించి.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం.9290839512

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి :తదియ ఉ.9.27; ఉత్తర రా.10.12; ఉ.వ.6.08ల 7.40.

మంగళవారం 14-08-2018

**మేషం** : ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకటుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. మీ సంతానం కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగంలో వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **మిధునం** : ఉపాధ్యా యులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. **కర్కాటకం** : ఆకస్మిక ప్రయాణాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అనుకూలిస్తాయి. **సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయ మనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. **తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు. **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు. **ధనుస్సు** : ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు.. **మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. **కుంభం** :గృహంలో నూతన వస్తువులను అమర్చు కోగలుగుతారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. **మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

సంకీర్తన

## కష్టాలు తీర్చు కాలాంజనేయుడు



ఆయా క్షేత్రాలలో .. వివిధ రూపాలలో పూజలు అందుకుంటూ ఉంటాడు. భక్తాంజనేయుడు .. దాసాంజనేయుడు .. యోగాంజనేయుడు .. ప్రసన్నాంజనేయుడుగా ఆయన భక్తులచే పూజాభి షేకాలు అందు కుంటూ ఉంటాడు. అలాంటి హనుమంతుడు 'కాలాంజనే యుడు'గా పూజలు అందుకునే ఆలయం హైదరాబాద్ - అత్తాపూర్ లోదర్శనమిస్తుంది. ప్రాచీనకాలం నాటి 'అనంత పద్మనాభస్వామి' ఆలయ ప్రాంగణంలో కాలాంజనేయస్వామి కొలువుదీరి కనిపిస్తుంటాడు. అక్కన్న - మాదన్నలు ఈ ఆలయాన్ని నిర్మించి నట్టుగా చెబుతారు. ఇక్కడ హనుమంతుడు నల్లని రూపంలో దర్శనమిస్తూ ఉంటాడు గనుక, కాలాంజనేయస్వామిగా పిలుస్తుంటారు. స్వామివారికి సిందూరం కాకుండా సంపెంగ తైలం పూయడం ఇక్కడి ప్రత్యేకత. స్వామివారు ఇరువైపులా శంఖు చక్రాలు కలిగి ఉండటం విశేషం. ఇక్కడి స్వామి వారిని పూజించడం వలన .. అంకితభావంతో ఆయనని సేవించడం వలన కష్టాలు తొలగిపోతాయని భక్తులు చెబు తుంటారు. దోషాలు .. పాపాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు చేకూరతాయని విశ్వసిస్తుంటారు.

## శని ప్రభావాన్ని తొలగించే శివుడు

సాధారణంగా కొన్ని శైవ క్షేత్రాలలో రాహు .. కేతు సంబంధమైన పూజలు, శని ప్రభావాన్ని తొలగించే పూజలు జరుగుతుంటాయి. అలాంటి ప్రాచీనమైన క్షేత్రాలలో ఒకటిగా ఆదిలాబాద్ జిల్లాలోని 'సిరిచెల్మ' దర్శనమిస్తుంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడని స్థలపురాణం చెబుతోంది. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా తిరుగాడటం జరిగిందని చెబుతుంటారు.ఈ గ్రామస్తులంతా స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించేవారట. అలాంటి గ్రామం ఒకసారి తీవ్రమైన కరువు బారినపడటం జరిగింది. ఎక్కడా నీళ్లు లేకపోవడంతో, గ్రామస్తులకు ఏం చేయాలో పాలుపోక ఆందోళన చెందసాగారు. అలాంటి పరిస్థితుల్లో స్వామివారు ఒక బాలుడి రూపంలో వచ్చి వాళ్లకి ధైర్యం చెప్పాడు. ఆ తరువాత తెల్లవారేసరికి స్వామి ఆ గ్రామంలో పెద్ద చెరువును తవ్వాడు. అప్పటి నుంచి ఆ చెరువు వాళ్ల జీవనాధారంలో ప్రధాన భాగమైంది.స్వామివారు ప్రత్యక్షంగా వచ్చి తమ కష్టాలను తీర్చాడు కనుక, అందుకు కృతజ్ఞతగా ఆ గ్రామ స్తులు ఆయనని అను నిత్యం సేవిస్తూ వస్తు న్నారు.

తమ గ్రామాన్ని సదారక్షి స్తున్నవాడు ఆ సదా శివుడేనని విశ్వసిస్తుం టారు. ఆయా పుణ్య తిథుల్లో ఆయనని మరింతగా సేవించి తరిస్తుంటారు. స్వామిని ఆరాధించడం వలన సమస్త పాపాలు .. దోషాలు నశిస్తాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# నూతనంగా వచ్చిన సభ్యులు

## వైసీపీలోకి భారీగా చేరికలు

విజయనగరం:తెలుగుదేశం ప్రభుత్వం అవినీతి పాలనకు చరమగీతం పలికి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిగా చేయడమే మనందరి లక్ష్యంగా ముందుకు వెళ్దామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అవనాపు విక్రమ్, యువజన విభాగం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్ లు పిలుపు నిచ్చారు. పట్టణంలోని 2వ వార్డుకి చెందిన పలువురు యువకులు ఆదివారం సత్యాకార్యాలయంలో అవనాపు విక్రమ్,విజయ్‌ల అద్వర్యములో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెండవ వార్డు నాయకులు ఎన్.శివారెడ్డి అద్యర్యంలో 50మంది యువకులకు విజయ్, విక్రమ్‌లు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్బంగా విక్రమ్ మాట్లాడుతూ తెలుగుదేశం పాలన అవినీతి మయంగా మారిపోయిందని ప్రజాధనం దోపిడీ జరుగుతుంటే ఆవేదన కలుగుతుందని దీనిని అడ్డుకోవాలంటే వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే మనం పని చేయాలన్నారు. పార్టీ రాష్ట్ర సీనియరునాయకులు బొత్స సత్య నారాయణ, జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావుల నాయకత్వంలో మనం పనిచేద్దామన్నారు. వెనుకబడినతరగతులకు రాజకీయ ప్రాదాన్యతను ఆకాంక్షించారు. అవనాపు విజయ్ మాట్లాడుతూ స్వర్గీయ డా॥ రాజశేఖర్‌రెడ్డి పాలన స్వర్ణయుగమని సంక్షేమ పాలన ద్వారా ఆయన జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చు కున్నారన్నారు. పేదలకు ఎన్నో పథకాలు పెట్టి పేదల పెన్నిధిగా కీర్తి పొందారన్నారు.

తెలుగుదేశం పాలనలో పథకాలు పచ్చచొక్కాలకే అందు తున్నాయని, రాజన్న రాజ్యం రావాలంటే వైయస్ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేద్దామన్నారు. మ్యున్సిపల్ కౌన్సిలరు గాడు అప్పారావు మాజీ కౌన్సిలర్లు శ్రీమతి పొట్నూరు పద్మ, శ్రీమతి మంచాల శివానీ, శ్రీమతి దుక్క లక్ష్మి, నాయకులు ముల్లు త్రినాద్, లెంక నరేష్, పిలకా శ్రీను, గంటా సూర్యారావు, దొంతల రమణ, కోట్లపైడిరాజు, బాలియోగీంధ్ర, రౌతు శ్రీనివాసరావు, పైల పెద్ద,తురాల శ్రీను, ప్రసాదుప్రభూ, రాము, టి.అనిల్‌కుమార్, నవాబ్‌ఖాన్, నడుపూరు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఓరియంటేషన్ క్లాసులు

విజయనగరం: ఈనెల 14వ తేదీన జిల్లా కంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో స్థానిక ధర్మపురిలో భారతి కళ్యాణ మండపంలో జరిగే కాంగ్రెస్ పార్టీ ఓరియంటేషన్ క్లాసులు నిర్వహిస్తున్నామని పార్టీ జిల్లా అద్యక్షులు యడ్ల ఆదిరాజు తెలిపారు. ప్రతి నియోజకవర్గం నుంచి కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఆ సభ్యులకు రాష్ర కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చే నాయకులు తరగతులు నిర్వమిస్తారని తెలిపారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులు కిల్లి కృపారాని, ద్రోణంరాజు శ్రీనివాస్, పక్కాల సూరిబాబు, పి.సతీష్‌వర్మ, పీరుకట్ల విశ్వనాధ్ మీసాల రాజేశ్వరరావు తదితరులు పాల్గొంటారని తెలియజేశారు.

## క్రీడాకారులకు అభినందనలు



విశాఖపట్నం: సినియర్ సబ్ జూనియర్ పెసాపలో నేషనల్ ఛాంపియన్‌షిప్ పల్లి రాజస్థాన్ విశాఖ జిల్లా పెసాపోలో సంఘ సభ్యులు జూలై 29, 30 తేదీలలో జరిగిన సబ్ జూనియర్ విభాగంలో బండి ఛార్వాణి గోల్డ్ మెడల్, సీనియర్ విభాగంలో బండి ప్రశాంత్ తృతీయ స్థానం సాధించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో విజేతలు అయిన క్రీడాకారులకు జిల్లా పరిషత్ ఛైర్మన్ లాలం భవాని సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర జిల్లాస్థాయిలో కూడా పతకాలు సాధించాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లాలం భాస్కర రావు, ఎస్.దానయ్య, కె.పైడిరాజు, కార్యదర్శి సిహెచ్.నాగేశ్వరరావు ఇతరులు పాల్గొన్నారు.

## అప్పన్నకి 9:5లక్షల విలువగల 108 బంగారు తులసీదళాలు బహుకరణ



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మినరసింహస్వామి వారికి విశాఖపట్నం మరియు సింహాచలం ప్రాంతానికి చెందిన భక్తులు సుమారు 9 :5 లక్షల విలువగల 339 .600 మిల్లీగ్రాముల 108 బంగారు తులసీదళాలని సోమవారం అప్పన్నకి బహుకరించారు విశాఖపట్నం,సింహచలం కి చెందిన ఎస్ .మోహన్ కుమార్ ,కె .ప్రసాద్ ,ఎం .వెంకట్రావు,డి.శ్రీనివసరావు, జె.విశాలాక్షి,జె . నాగజ్యోతి, జె.నాగజ్యోత్స్న, లంకలక్ష్మి విజయసాయి మొదలుగు వారి ధనసహాయంతో ఈ తులసీదళాలను బహుకరించారు.



## స్మశానవాటికకు శంకుస్థాపన



భీమునిపట్నం : భీమిలి మండలం టి.నగరపాలెము గ్రామం లో 22 లక్షలతో నూతనంగా నిర్మించిన స్మశానవాటికకు దివిసు కంపెనీ సహకారం తో సిఎస్ఆర్ గ్రాంట్‌తో సోమవారం భీమిలి మండలాద్యక్షురాలు యరబాల కృష్ణవేణి శంకుస్థాపన చేశారు. ఇందులో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గ్రా.చీ. రాజు , యరబాల అనీల్ ప్రసాద్ , మాజీ సర్పంచ్ పొట్నూరు రాము , ఎంపిటీసీ సభ్యులు పొట్నూరు చిట్టిబాబు గారు , నీటి పారుదల సంఘం అధ్యక్షులు తమ్మిన వెంకట రమణ పాత్రుడు దివిస్ ప్రతినిధులు నాగరాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మానాప్రగడకు పద్యకవితా వాచస్పతి పురస్కారం



విజయనగరం: ఉత్తమ సాహిత్యం ఆ భాష మాట్లాడే ప్రజల సంస్కృతిని ప్రతిబింబింపచేస్తుందని ప్రముఖ సాహితీవేత్త, మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గీతాంజలి విద్యాసంస్థలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తెలుగుభాష పాలవెల్లి, వాడని సిరిమల్లి అని అభివర్ణించారు. తెలుగు, సంస్కృతము, ఆంగ్లములలో దిట్టగా త్రివేణీ సంగమంగా నడయాడుతున్న మానాప్రగడను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, మాతృభాషపై పట్టు సాధించాలని అన్నారు. అనంతరం మధురవచస్వి, విశదయశస్విగా కంచి జయేంద్ర సరస్వతితో కీర్తించబడిన మహనీయులు, 93 ఏళ్ల వయస్సులోనూ పద్యాలతో అలరిస్తున్న మానాప్రగడ శేషశాయికి తెలుగుభాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్‌తో కలసి డివిజి శంకరరావు '' పద్య కవితా వాచస్పతి పురస్కారాన్ని ప్రదానం చేసారు. మానాప్రగడ మాట్లాడుతూ సంస్కృతం అచ్చతెనుగుకు సంజీవనిగా సహకరించిందని అన్నారు.ఉమ్మనీటిలో ఉన్నప్పుడే ఊపిరిలో భాగంగా నిలిచిన మాతృభాషను గౌరవించాలని, అజరామరమైన అజంత భాష, అంతకు మించిన అమ్మభాషను ప్రేమించాలని, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేయాలని అన్నారు.

మహారాజా సంస్కృత కళాశాల ప్రాచార్యులు డాక్టర్ స్వప్న హైందవి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాడెంట్ ఎ.శ్రీనివాసరావు, సమితి ఉపాధ్యక్షులు డాక్టర్ జక్కు రామకృష్ణ, ఎం సుభద్రాదేవి, కాగుపాటి నారాయణ మూర్తి, ధవళ సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో జనసేన పార్టీ జెండా పండుగ

## జెండాను ఆవిష్కరించిన శివశంకర్

అనకాపల్లి : పట్టణంలో నెహ్రుచౌక్ వద్ద సోమ వారం జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ పండుగను నిర్వహించారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి జనసేన పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ శివశంకర్ హాజరై జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్, భావ జాలాలు, సిద్దాం తాలు ప్రతీ గ్రామంలో తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ జెండా పండు కార్య( కమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయ కులు కొణతాల సీతారం, పివి ఎస్ఎస్ రాజు, శ్రీరాందాసు గోవింద్, మళ్ల శ్రీను, బర్నికాన రాము, వాకాడ మధన్, తదితరులు పాల్గొన్నారు.





## బ్రాండిక్స్‌ను సందర్శించిన జెడి లక్ష్మీనారాయణ

అచ్యుతాపురం: బ్రాండిక్స్ పరిశ్రమను రిటైర్డ్ సిబిఐ జెడి లక్ష్మీనారాయణ సోమవారం సందర్శించారు.

పరిశ్రమలో అత్యధికంగా మహిళలకు ఉపాధి కల్పించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి, బ్రాండిక్స్ ఉద్యోగులు ఉన్నారు.

# భీమిలి డివిజన్ టీడీపీ సాధారణ సమావేశం డివిజన్



భీమునిపట్నం : స్థానిక మత్రివర్యులు గంటా క్యాంపు కార్యాలయం లో భీమిలి డివిజన్ టి.డి.పి సాదారణ సమావేశం డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిధిగా గంటా ప్రతినిధి చిక్కాల విజయ్ బాబు హాజరు అయ్యారు . ఈ సమావేశంలో ఇంతవరకు మంత్రి వర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు నియోజకవర్గములో చేసిన అభివృద్ధి ఇంకా చేయవలసిన పనులుకోసం చర్చించడం జరిగింది ఈ సమావేశంలో డివిజన్ పార్టీ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ-మంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావు భీమిలిలో గెలిచిన తరువాత ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టడం జరిగిందని . ఆ ఫలితం వల్ల 50 నుండి 100 వరకు ఉన్న శిజా ప్రస్తుతం 300నుండి 400వరకు పెరిగాయని, పేదప్రజలకు ఆసుపత్రి ఎంతో ఉపయోగపడుతోందని. అయితే సిబ్బంది అప్పుడు ఎంత ఉన్నారో పేషేంట్లు పెరిగిన తరువాత అంతే ఉండటం వలన సిబ్బందికి పనివత్తిడి పెరుగుతోందని ఖాళీగా ఉన్న ఉద్యోగులను భర్తే చేయాలని, అలాగే మత్యకార గ్రామాలైన ఎగువపేట మరియు బోయవీధి మీదుగా బీచ్ రోడ్డు ను 60 అడుగులుగా విస్తరించాలని ప్రతిపాదన ఉన్న దృష్ట్యా బాధితులు అందరూ మత్యకారులు కావడం వలన ముందుగా తీరం కోతకు గురికాకుండా ఉండేవిధంగా తీరం వెంబడి రక్షణ గోడ నిర్మించాలని, తరువాత రోడ్డు అభివృద్ధి లో ఇళ్ళు కోలిపోయిన బాదితులకు ఇళ్ళు నిర్మించి తరువాత ఇల్లులు తీయాలని .కోరారు డివిజన్ లో ఉన్న పేదలశీదరికి పక్కా ఇళ్లు నియమించాలని అదేవిధంగా భీమిలి డివిజన్ కి రాజ కళ్యాణ మండపం మంజూరు అయిన దృష్ట్యా గంధం రామస్వామి సత్రం లో ఖాళీ స్థలం ఉన్నందున ఆక్కడ నిర్మించాలని తీర్మానించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన చిక్కాల విజయ్ బాబు మాట్లాడుతూ తీర్మానం చేసిన ప్రతీ అంశాన్ని మంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పనులు ప్రారంభ మయ్యే విధంగా చేస్తానని ఆయన అన్నారు . ఈ సమావేశముకి తెలుగు మహిళా అద్యక్షురాలు కురిమిన. లీలావతి ,ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్, నాయకులు పెంటపల్లి యోగీశ్వరావు, కాసరపు నాగరాజు, చురకల రమణ, గిడుతూరి శ్రీనివాసరావు, మారోజు సంజీవ్ కుమార్, కనకల అప్పలనాయుడు, కోండ్రు కృష్ణ, ఊళ్ళ దుర్గారావు, అప్పికొండ అప్పలనాయుడు, భాగం గోపాల్, అప్పికొండ రాజు, డి. సిద్దార్థ వర్మ, రాకోతు నర్సింగరావు, దాసరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## ఎస్పీ గ్రీవెన్స్‌కి 20 ఫిర్యాదులు



విజయనగరం: జిల్లాలో సోమవారం పోలీసు కార్యలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ జి.పాల రాజు ప్రజలనుండి 12 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యా దులను పరిశీలించి సంంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. తక్షనం చర్యలు తీసుకోవాలని అవసరమైన వారికి కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సి.ఐ. జి.రామకృష్ణ, పిఆర్.ఓ. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## కార్మిక సంఘం అధ్యక్షులు ధర్మారెడ్డి మృతి



భీమునిపట్నం : చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రేస్ కార్మిక సంఘం అధ్యక్షులు చిల్ల దర్మా రెడ్డి (40) అనారోగ్యం నగరం లో ప్రైవేటు ఆసుపత్రి లో శ్వాస విడిచారు.కార్మిక నాయుకులు వివిధ రాజకీయ నాయుకులు అభిమానులు ఆయన బౌతిక గాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనకాపల్లి ఎంపి ముత్తంశెట్టి శ్రీనివాస్ ,భీమిలి మాజీ ఎం ఎల్ ఎ కర్రి సీతారం,గంటా ప్రతినిధి చిక్కాల విజయబాబు,కాంగ్రెస్ నాయుకులు చెన్నా దాసు,నియోజకవర్గ కాంగ్రెస్ నాయుకులు కోరాడ లక్ష్మణ కుమార్ భీమిలి టౌన్ కాంగ్రెస్ కార్యదర్శి మైలపల్లి లక్ష్మణరావు,చిట్టివలస జ్యూట్ మిల్ ఎ.ఐ టి యు సి నాయుకులు అల్లుబాబూరావు,సి.ఐ టి యు నాయుకులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి,భీమిలి తగరపువలస డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు ,కొప్పల రమేష్ వై.సి.పి. నేతలు జీరువెంకట రెడ్డి , ఎస్,కరుణాకర్ రెడ్డి లు ఆయన బౌతిక గాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## సి.సి రోడ్లు మరియు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన

భీమునిపట్నం: సోమవారం తగరపువలస డివిజన్ లో బాలాజీనగర్ మరియు కొత్తపేటలో 38 లక్షల రూపాయలతో సిసి రోడ్లు మరియు కాలువల నిర్మాణానికి గంటా ప్రతినిధి చిక్కాల విజయ్ బాబు శంకుస్థాపన చేశారు.అనంతరం చంద్రన భీమా పథకం బాండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తగరపువలస డివిజన్ ప్రెసిడెంట్ కొప్పల రమేష్, సెక్రటరీ దేముల్లు, రవ్వ వెంకట్రావు గారు, చిలకా నర్సింగరావు గారు, కొప్పల కృష్ణ, తెలుగు మహిళా అద్యక్షురాలు కురిమిన. లీలావతి తదితరులు పాల్గొన్నారు

## 200 మందికి హోమియో వైద్య సేవలు



భీమునిపట్నం : స్థానిక చిన్నబజార్, డచ్ రోడ్డు వద్ద కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆద్వర్యం లో ఉచిత హోమియో వైద్య శిబిరం సుమారు 200 మంది కి ఉచిత పరిక్షలు నిర్వ హించన్నట్లు కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి చెప్పారు. ఈ శిభిరం లో హోమియో వైద్యలు మోహన్ రావు, జగన్నాదరావు లు వైద్య సేవలు అందించి ఉచితం గా మందులు పంపిణి చేశారు. ఇందులో పౌండేషన్ డైరెక్టరులు కలిగొట్ల. శ్రీనివాస రావు, కలిగొట్ల.బానోజిరావు, సిబ్బంది నాగిరెడ్డి ప్రసాదరావు ,శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**పాస్‌పోర్టు పోయినది**
పామర్తి మాధవరామ్ అను నేను ఈనెల 10వతేదీన ఎన్ఎడి నుండి మాధవధార ఆటోలో వస్తుండగా నాయొక్క పాస్‌పోర్టు పడిపోయినది.
PASSPORT No. R2786933
ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయవలెను.
పామర్తి మాధవరామ్
నెం:39-19-7,
మాధవధార
విశాఖపట్నం. 530007
సెల్ నెంబర్ :
7406177666

WANTED
• PERSONAL ASSISTANT
• CASHIER
• PHOTO GRAPHER CUM DESIGNER
• OFFICE ASSISTANT
• MARKETING EXECUTIVES
93942 93547

EDUCATION
PASS IN SHORT PERIOD
(for Discontinued A.U)
B.A / B.Com / B.Sc / M.A / M.Com / M.Sc / Diploma / B.Tech/10th /Inter One Sitting
9848721118, 9848731118

# భవన నిర్మాణ కార్మికుల ధర్నా




కాకినాడ : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భవన నిర్మాణ కార్మికులు సోమవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి అనుభందం, శ్రీభక్త ఆంజనేయ భవననిర్మాణ మరియు ఇతర కార్మిక యూనియన్ అధ్యక్షులు కరెడ్లకృష్ణార్జునరావు మాట్లాడుతూ సుప్రీం తీర్పు ప్రకారం చంద్రన్న భీమాతో సంబంధం లేకుండా ప్రమాద మరణానికి రూ.10లక్షలు, సహజమరణానికి రూ.3లక్షలు ప్రమాద భీమా అందించాలని డిమాండ్ చేసారు. అలాగే కార్మికుల పిల్లలవివాహానికి, మహిళా కార్మికుల ప్రసవానికి రూ.50వేలు కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అందించాలని, 50సంవత్సరాలు దాటిన కార్మికునికి బ్రతికిన్నంత కాలం ఫించన్ అందించాలని డిమాండ్ చేసారు. కార్మికులకు ఫించన్, ఆరోగ్య భీమా వంటి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేగు రాంబాబు, కాకినాడ అధ్యక్షులు ఎ.వీరబాబు, సుందరరావు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఆయుష్ ఆసుపత్రికి రూ. 12.82 కోట్లు

## మంత్రి మల్లాడి




యానాం: స్థానిక గోపాల్‌నగర్‌లో ఎకరం స్థలంలో రూ. 12.82 కోట్లతో ఆయుష్ ఆసుపత్రి నిర్మాణానికి కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి శ్రీపాదు వాస్‌నాయక్ నిధులు విడుదలకు అంగీకరించినట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు. సోమవారం సాయంత్రం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాలుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ. 8 కోట్లు భవన నిర్మాణానికి, మిగిలిన రూ. 4.82 కోట్లు ఇతర అవసరాలకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి తొలివిడతగా రూ. 36.60 లక్షలు విడుదల చేశారన్నారు. ఆయుష్ ఆసుపత్రికి స్థల బధలాయింపు జరిగిన వెంటనే నిధులు విడుదలచేయనున్నారన్నారు. విల్లునూరు ఆయుష్ ఆసుపత్రికి రూ. 3.67 కోట్లుకు తొలివిడతలో రూ. 2 కోట్లు విడుదలచేశారన్నారు. 50 పడకల ఆసుపత్రిలో ఆయుర్వేధం, సిద్ధా, హెూమియో, యునాని, యోగా వైద్యం అందివ్వనున్నామన్నారు. జిప్‌మేర్ యానాంలో బ్రాంచి కార్యాలయంతో పాటు ఆయుష్ ఆసుపత్రి, 50 పడకల ఆసుపత్రిని, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకురావడానికి విరామంలేకుండా కృషిచేశానని యానాం ప్రజలకు జిల్లా ప్రజలకు ప్రతిఫలం దక్కాలన్న లక్ష్యంతో చేసానన్నారు. కేంద్ర ప్రభుత్వంలో పెండింగ్‌లో ఐలాండ్ ప్రాజెక్ట్, కల్చర్ సెంటర్ ఉన్నాయన్నారు. జిప్‌మేర్ నిర్మాణానికి తొలివిడతగా రూ. 48 కోట్లు కేంద్ర వైద్యఆరోగ్యశ శాఖమంత్రి కార్యదర్శులు విడుదలచేశారన్నారు. జిప్‌మేరక్ రూ. 104.99 కోట్లు నిధులు విడుదలచేయాలని వినతిపత్రం ఇచ్చానన్నారు. మార్చి 22న, ఏప్రిల్ 19న కలిసి నిదులు కోరానన్నారు. ఈనెల 18న కేంద్ర మంత్రికి జిప్‌మేర్ డైరెక్టర్ నివేధిక అందచేయనున్నట్లు తెలిపారు. పుదుచ్చేరిలో 2వ జిప్‌మేర్ నిర్మాణానికి మల్టీఆర్గనైజింగ్ ట్రీట్‌మెంట్ నిర్మాణానికి ప్రతిపాదనలు ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి వి. నారాయణసామి, ఎంపి రాధాకృష్ణన్‌తో కలిసి ప్రతిపాదనలు ఇవ్వగా ఈ నిర్మాణానికి 52 ఎకరాలు భూమి ఇవ్వాలని కోరగా పుదుచ్చేరిలోని సైదర్ పేటలో స్థలాన్ని చూపించామన్నారు. ఈ నెల 30 లోగా ఈ ప్రతిపాదనకు కేంద్ర అనుమతులు లభిస్తాయన్నారు. బడ్జెట్‌లో ఇప్పటికే రూ. 100 కోట్లు కేటాయించారన్నారు. ఫిబ్రవరి 1న కారైకల్‌లోని రూ. 492 కోట్లతో కేంద్ర నిధులతో జిప్‌మేర్ నిర్మాణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెలలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. తొలత రూ. 30 కోట్లతో ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తారాన్నరు. యానాంలో వచ్చే నెలలో జిప్‌మేర్ బ్రాంచి కార్యాలయం నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్నారు. పుదుచ్చేరిలో రూ. 900 కోట్లతో జిహెచ్ అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి ఎంపి సహకారంతో కేంద్ర నిధులు తీసుకువస్తున్నామన్నారు. అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఆసుపత్రి ఉద్యోగులకు 2016 డిసెంబర్ నుండి 2018 ఫిబ్రవరి వరకు 42 మందికి రూ. 36లక్షల 85 వేలు జీతాలు ఇవ్వనున్నామన్నారు. విద్యాశాఖలో 20 మంది క్లీనింగ్ స్టేఫ్‌కు 2016 నుండి 2018 ఫిబ్రవరి వరకు ఈ నెల 18-20 తేదీలలోపు జీతాలు చెల్లించనున్నామన్నారు. పుదుచ్చేరిలోని మున్సిపాలిటీలోని ఉద్యోగులు, రిటార్డ్ ఉద్యోగులకు అంటర్ గ్రాంటు నుండి రూ. కోటి ఈ నెలాఖరులోగా చెల్లించనున్నామన్నారు. పుదుచ్చేరి వ్యాప్తంగా 8 హైస్కూల్‌లో ఒకేషనల్ కోర్సులను వచ్చే నెలనుండి అమలుచేయనున్నామన్నారు. 78 లక్షల 12 వేలతో ఈ ఒకేషనల్ కోర్సులను అమచేయనున్నామన్నారు.

వివిధ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను మూడు నెలలో భర్తీచేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. గతంలో పారా టీచర్లుగా పనిచేసిన వారిలో అర్హులైన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నామన్నారు. మిగిలిన వాటిలో కొత్తవారికీ అవకాశం ఇస్తామన్నారు. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీస్‌లో ఉన్న ఉద్యోగులను మున్సిపాలిటీ విధులు నిర్వహించేలా వారం రోజులలోగా అనుమతులు తీసుకువస్తామన్నారు. వివిధ వ్యాపారాలు చేసుకునే చిరువ్యాపారులకు ముద్ర రుణాలు బ్యాంకుల ద్వారా ఇవ్వనున్నామన్నారు. 1000 మందికి సర్వేచేసి అక్టోబర్ 2న రుణాలు ఇవ్వనున్నామన్నారు. ఎటువంటి సెక్యూర్టీలేకుండా ఈ రుణాలు ఇస్తామన్నారు. స్వయం సహాయక సంఘాలకు పావలా వడ్డీ పథకంలో రుణాలు తీసుకోని గ్రూపులకు కొత్త రుణాలు ఇస్తామని పాత గ్రూపులకు నవంబర్‌లో వడ్డీ సొమ్ము జమాఅయ్యేలాగ చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పోలీసుల కవాతు



యానాం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పోలీసు కవాతుకు సంబంధించి పోలీసులు రిహల్స్‌లు చేపట్టారు స్థానిక జిఎంసి బాలయోగి క్రీడామైదానంలో ఫైనల్ కవాతు సాధనను ఎస్‌పి నితిన్ గోహల్, సిఐ గిడ్ల సత్యనారాయణలు పర్యవేక్షించారు. ఎస్‌ఐలు ఇ శివకుమార్, కట్టా సుబ్బరాజు, బడుగు కనకారావు, బడుగు అలపన్ రాజులు వందలాదిమంది పోలీసులు పాల్గొని కవాతు సాధన చేశారు. ఈ నెల 3 నుండి ఈ గ్రౌండ్‌లో పోలీసు అధికారలతోపాటు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ కవత్తుసాధనపై ముమ్మర శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ క్రీడా మైదానన్ని పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ జి. గౌరీ సరోజ ప్రజాపనుల శాఖ ఇఇ రాందాసు, జెఇ. తాళ్ల నాగరాజు, ఎల్ వెంకటేశ్వరరావు, పలువురు అధికారులు క్రీడా మైదానంలో నీటితో నిండిఉండడాన్ని పరిశీలించి నీటిని బయటకు తొలగించి ఆగస్టు 15న జెండా ఎగురవేసేందుకు తీసుకోవలసిన అంశాలపైన చర్యలు చేపట్టాలని పరిపాలనాధికారి అధికారులను ఆదేశించారు. వర్షాలు పడితే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆటంకం కలుగకుండా తగు ఏర్పాట్లుచేయాలని అధికారులను ఆదేశించారు.

## బ్యాంకర్లతో మంత్రి సమీక్ష సమావేశం

యానాం: యానాంలోని వివిధ పథకాల అమలుకు తీసుకోవలసిన అంశలపై వివిధ బ్యాంకు అధికారులతో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు సమీక్షసమావేశం నిర్వహించారు. సొమవారం సాయంత్రం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో పరిపాలనాధి కారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు అధ్యక్షతన సమిక్షసమావేశం జరిగింది. బ్యాంకుల ద్వారా మున్సిపాల్టీలో వివిధ వ్యాపారులకు రుణాలకు మంజూరు సంబంధించి అంశాలపైన చర్చించా రు. సిఎస్ఆర్ నిధుల ద్వారా బ్యాంకులు మొక్కల పెంపకానికి, చెట్లుపైన పైంటింగ్స్ వేయడానికి నిధులు విడుదలచేయాలని కోరా రు. దరియాలతిప్ప ఫ్లడ్‌బ్యాంక్ వెంబడి మొక్కలు నాటేందుకు రూ. 4 లక్షల నిధులు విడుదలచేయాలని కోరారు. అటవీశాఖ కనకాలపేట నుండి 216 జాతీయ రహదారి వరకు మొక్కలు నాటేందుకు నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## చాకలిగెడ్డకు విద్యుత్ సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే వెలగపూడి



విశాఖపట్నం : స్థానిక జివిఎంసి పరిధి 17వ వార్డు చాకలిగెడ్డ (వుడా పార్కు వెనుక) గత నాలుగు నెలలుగా విద్యుత్ సౌకర్యం లేక సుమారు 300 కుటుంబాలు నానాయాతన పడుతూ వస్తున్నారు.

ఈ విషయం గురించి నాటి నుంచి అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ఎవరూ పట్టించుకోలేదు. తుదకు తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కల్పించుకుని 32 విద్యుత్ స్తంభాలను ఆ ప్రాంతంలో వేసి విద్యుత్ ఇప్పించడం జరిగింది. విద్యుత్ రావడంతో ఇదివరకటి మోటార్లు పని చేస్తున్నాయని సంతోషిస్తూ పెద్ద ఎత్తున ఎమ్మెల్యే వెలగపూడికి స్వాగతం పలికి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు బైరెడ్డి పోతనరెడ్డి, గణ రమేష్, పీతల అమరేంద్ర, మూర్తి, సంఘ అధ్యక్షుడు పాలకొల్లు సత్య మురళీ, కార్యదర్శి జి. కొండలరావు, ఉపకార్యదర్శి నాగరాజు, కోశాధికారి ఆర్. పాపారావు, మదీనా తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవున్ని దర్శించిన ఉపరాష్ట్రపతి సతీమణి



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సతీమణి శ్రీమతి ఉష శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ ఈవో ఎమ్.జితేంద్ర, పిఆర్వో తులా.రాముడు ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీస్సులు అందజేసి శ్రీ స్వామివారి చిత్రపటము, ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు. మహేష్, నేషనల్ హార్టికల్చర్ బోర్డు డైరెక్టర్ శ్రీ సత్య కృష్ణంరాజు, చిరంజీవి కామర్సు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవున్ని దర్శించిన జిల్లా కలెక్టర్ కార్తీకేయమిశ్ర

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని కలెక్టర్ కార్తీకేయమిశ్ర శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో ఎమ్.జితేంద్ర, పిఆర్వో తులా.రాముడు ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీస్సులు అందజేసిన అనంతరం ఈవో ఎమ్.జితేంద్ర శ్రీ స్వామివారి చిత్రపటము, ప్రసాదాన్ని అందజేశారు.

## కాపులను బిసిల్లో చేర్చడం ప్రభుత్వ ఉద్ధేశ్యం

### - ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

పెద్దాపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాపులను బిసిల్లో చేర్చబడునని మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే, కాపులను బిసీల్లో చేర్చడానికి, ప్రత్యేక చర్యలు చేపట్టారని త్వరలో కాపులను బిసిల్ల చేర్చడం తప్పదని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హెూంమంత్రి చినరాజప్ప అన్నారు. పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో జరిగిన గ్రామసర్పంచి మెయిళ్ళ కృష్ణమూర్తికి జరిగిన ఆత్మీయ సన్మాన సభలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. కాపులను బిసిల్లో చేర్చడంపై పలు పార్టీల నాయకులు తొందరపడి అపహాస్యం చేసినప్పటికి, ప్రస్తుతం చంద్రబాబు నిర్ణయమే సరిఅయినదని సమర్ధిస్తున్నారని అన్నారు. తిరుపతి గ్రామంలో కాపు కల్యాణ మండపం నిర్మాణానికి రూ. 50 లక్షల నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, అయితే కల్యాణ మండపం నిర్మాణానికి సరైన స్థలం చూపించాలని కోరారు. తిరుపతి దేవాలయానికి గతంలో రూ. 25 లక్షలు ఇవ్వడం జరిగినదని, మరలమరో రూ. 25 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. డిసెంబర్ లోపు అభివృద్ధి పనులు పూర్తిచేయాలనికోరారు.

సర్పంచి కృష్ణమూర్తి మాట్లాడుతూ నియోజకవర్గంలో పట్టణాలను, గ్రామాలను అభివృద్ధిపథంలో తెచ్చిన 'అభివృద్ధి ప్రధాత' చినరాజప్ప అని అన్నారు. మరల చినరాజప్ప పెద్దాపురం నియోజకవర్గానికి ప్రజాప్రతినిధిగా గెలిచి రావాలని కోరారు. అనంతం 21 మంది సర్పంచులకు, వార్డు సభ్యులకు అత్మీయ సన్మానం నిర్వహించారు. చిరు జల్లులు పడుతున్న అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొని సభను విజయవంతంచేశారు.

# భృతి బూటకమే..!

### రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ఏసురెడ్డి



కాకినాడ : నిరుద్యోగ భృతి కలిపిస్తామంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామి ఇప్పుడు గుర్తు వచ్చిందా అంటూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ఏసు రెడ్డి ఎద్దేవా చేసారు. స్థానిక పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి ఒక బూటకమని ఓట్లకోసం చంద్రబాబు ఆడే మరో బూటక భృతి అని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగులకు భృతి కల్పిస్తానని ఎన్నికల మ్యానిపెస్టోలో ఇచ్చిన వాగ్ధానానికి సవాలక్ష ఆంక్షలు జతకలిపి నిరుద్యోగులకు భృతి ఇస్తానంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటనను నిరుద్యోగ యువత నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇంటికో ఉద్యోగం,రూ.2 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని నమ్మించి అధికారం చేపట్టాక దాదాపు 80 వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించిన చంద్రబాబును హామీలను యువత నమ్మే స్థితిలో లేరన్నారు. రాష్ట్రంలో 2.12 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే కేవలం 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వడంలోనే చంద్రబాబు ఆంతర్యం అవగతమవుతుందన్నారు. ఎన్నికలకు ఆరునెలలముందు నిరుద్యోగులను భ్రమపెట్టి తనకు అనుకూల ఓటు బ్యాంకుగా మార్చుకొనేందుకే రూ.వెయ్యి భృతి తెరమీదకు తెచ్చారన్నారు. భృతి వెనుక మతలబులను నిరుద్యోగ యువత గ్రహించి చంద్రబాబు కుయుక్తులను తిప్పికొట్టాలన్నారు.

## ఘనంగా "అవయవ దాన దినోత్సవం"




విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం, జిల్లా యువజన సర్వీసుల శాఖ, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో "అవయవ దాన దినోత్సవం (ఆర్గాన్ డొనేషన్ డే)"ను 13వ తేదీన ఎ.వి.ఎన్. డిగ్రీ కళాశాల, విశాఖపట్నం నందు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ సిహెచ్ శ్రీధర్, మెడికల్ అధికారి ముఖ్య అతిధిగా పాల్గొని రోడ్డు ప్రమాదాలు, ఇతర కారణాలతో బ్రెయిన్ డెడ్ అయిన వారిలో జీవం ఉన్నా మెదడు పనిచేయదు. ఇలాంటివారు 24 గంటల్లో మరణిస్తారని ఇలాంటి వారి అవయవాలతో తొమ్మిది మంది ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. ఆవయదానమునకు వయస్సుతో సంబంధం లేదని, ఏ వయస్సులో ఉన్న వారి అవయవాలు ఆ వయస్సులో ఉన్న వారికి అమర్చవచ్చని తెలిపారు. గుర్తింపు పొందిన కేంద్రాలలో మాత్రమే అవయవాలు మార్పిడికు అనుమతి ఉంటుందని తెలియజేసారు. ప్రజలలో అవగాహన కల్పించడనాకి "జీవన్ ధాన్' కార్యక్రమం ద్వారా కృషిచేస్తుందని తెలిపారు. కళాశాల రీడర్ డాక్టర్ ఎ. ప్రభాకర్ మాట్లాడు తూ మనం చనిపోయాక కూడా పదిమందికి ఉపయోగపడాలని అప్పుడు ఈ జన్మకు సార్థకత ఉంటుందని బ్రెయిన్ డెడ్ అయన వారి అవయవాల దానంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మనివ్వొచ్చని తెలియజేశారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడమైనది.

ఈ కార్యక్రమంలో కళాశాల మేథమెటిక్స్ ప్రొపెసర్ డాక్టర్ ఎన్. రామకృష్ణ, ఎల్. కోటేశ్వరరావు, విద్యార్థులు మరియు సెట్విస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుంది



విశాఖపట్నం: రానున్న 2019 సార్వత్రిక ఎన్నికల విజయం కోసం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ఎఐసీసీ కార్యదర్శి క్రిస్టోఫర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉదయం రైల్వే న్యూకాలనీ జీజీఆర్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ శిక్షణ శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి అన్ని నియోజకవర్గాల్లో కో ఆర్డినేటర్లను నియమించి పార్టీ శ్రేణులను దిశా నిర్దేశం చేస్తూ శిక్షణ సమావేశాలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్‌కు మళ్ళీ పూర్వ వైభవం రానున్నట్లు చెప్పారు. ప్రజల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని వెల్లడించారు. ప్రత్యేక హెూదా కాంగ్రెస్‌తోనే సాధ్యమని నష్టపోయిన ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక హెూదాతోన అభివృద్ధి జరుగుతుందని, దానికోసం రాహుల్ అధికారంలోకి రాగానే ఏపీ ప్రత్యేక హెూదా ఇస్తామని ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాసరావు, మాజీ మంత్రి కిల్లి కృపారాణి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బెహారా భాస్కరరావు, పిసిసి ఉపాధ్యక్షుడు వుడా రవి, మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచింపజేస్తున్న...ఫ్లెక్సీలు..!

– జగన్ పాదయాత్రలో ఆకట్టుకొంటున్న నినాదాలు – సెంట్రాఫ్ అట్రాక్షన్‌గా మారిన సోనీవుడ్



కాకినాడ : తుని నియోజకవర్గం తుని పట్టణానికి చెందిన ప్రముఖ నాసా స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్‌సిహెచ్ ప్రేమదాసు తనయుడు నూతలపాటి సోనివుడ్ జగన్ ప్రజాసంకల్పయాత్రలో భాగంగా జగన్మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతూ నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచింపజేస్తున్నాయి. లైట్ ఆఫ్ హోప్, రావాలి జగన్..కావాలి జగన్, 'అంధకారం నుండి వెలుగులోకి తీసుకువచ్చే నాయకత్వం ఇక రాబోతుంది' అనే నినాదాలతో భారీ ఫ్లెక్సీలను సోనివుడ్ రహదారి వెంట ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోనివుడ్ మాట్లాడుతూ సేవే లక్ష్యంగా పేద,బడుగు, గిరిజన ప్రజలకు వివిధ సేవా నాసా స్వచ్ఛంధ సేవా సంస్థ ద్వారా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తన తండ్రి ఆశయాలను నెరవేర్చడానికి ఇప్పటి వరకు స్వచ్ఛంధ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహించాననీ, దివంగతనేత డా. వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జననేత జగనన్న ముఖ్యమంత్రి కావడమే శరణ్యమన్నారు. దీని కోసం తన వంతుగా ప్రత్యక్ష రాజకీయాలలోనికి రావడం జరిగిందని తెలిపారు. జగన్ ఆదేశిస్తే వైసీపీ తరుపున పోటీ చేసి నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతానని సోనివుడ్ ఆశాభావం వ్యక్తం చేసారు.

# కళాశాలలకు ఫ్యాన్లు బహూకరణ



రావులపాలెం : స్థానిక ప్రభుత్వ డిగ్రి, జూనియర్ కళాశాలలకు టింబర్, బ్యాంబూ మర్చంట్స్ అసోసియేషన్ ద్వారా ఫ్యాన్లు బహూకరించారు. సోమవారం కళాశాలల అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి ఆద్వర్యంలో అసోసియేషన్ ద్వారా 65 వేలు విలువ గల క్రాम్టన్ ఔరా కంపెనీకి చెందిన 30 ఫ్యాన్లను బహూకరించారు. ఈ సందర్భముగా కనికిరెడ్డి మాట్లాడుతూ విద్యాలయాలే దేవాలయాలుగా భావించి కళాశాలలకు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని దాతలకు అభినందనలు తెలియజేసారు. దాతలైన టి. నాగభూషణరెడ్డి, వానపల్లి సాయి, వానపల్లి శ్రీనివాస్, మల్లిడి శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి అప్పారెడ్డి లను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సి.హెచ్. కూర్మయ్య, బి.వై.ఎన్.వి. ప్రసాద్, కళాశాలల సిబ్బంది, విద్యార్ధినీ విద్యార్థులు, అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు బరోసా ఇచ్చిన వాసుపల్లి



***వాసుపల్లి గణేష్‌కుమార్ పార్టీ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత ఇల్లు 25000 మందికి బరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సిసి రోడ్లకు ప్రణాళికలు సిద్ధంచేయాలని, విద్యుత్ దీపాలు వెంటనే మరమ్మత్తులుచేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి నాగమణి పాల్గొన్నారు.***

## గోపాలపట్నంలో మిస్టరీని ఛేధించిన పోలీసులు

అన్నవరం: తూ.గో.జిల్లా తొండంగి మండలం గోపాలపట్నం గ్రామ శివారులో ఒక ఇంటిలో ఉన్న బావిలో మృతదేహం లభ్యమయింది. వివరాలులోకి వెళ్ళితే పొడగట్ల.వీరలక్ష్మీ వయస్సు 36 సంవత్సరములుగా గుర్తింపు ,ఈమెది విశాఖ జిల్లా నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామముగా గుర్తించారు. ఈ సంఘటన జరిగి సుమారు మూడు నెలలు అయి ఉండవచ్చు అని మృతి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నామని తొండంగి మండలం ఎస్సై జగన్మోహన్ తెలిపారు. సంఘటనా స్థలాన్ని తుని రూరల్ సిఐ చెన్నకేశవరావు పరిశీలించి మృతికి గల కారణాలను తెలుసుకొని కేసు దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## వాడపల్లి వెంకన్న ఆదాయం రూ. 24 లక్షలు

రావులపాలెం: కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా భాసిల్లుతున్న కోనసీమ తిరుపతిగా పేరుగాంచిన వాడపల్లి ఏడు శనివారముల వెంకన్న ఆలయంలో సోమవారం ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈఓ ఎమ్. సత్యనారాయణరాజు, దేవాదాయ శాఖ తనిఖీ అధికారుల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో 26 రోజులకు గాను హుండి ఆదాయం 24 లక్షల 79 వేల 332 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ప్రధాన హుండీల ద్వారా 17 లక్షల 51 వేల 088 రూపాయలు రాగా అన్నదాన పథకం ద్వారా 7 లక్షల 28 వేల 244 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మీసాల రాధాకృష్ణ, సాయిరామ్, శివ, తోటకూర సుబ్బరాజు, ఏపుగంటి రాజు, నాగేశ్వరరావు తదితరులతోపాటు గ్రామస్తులు, ఆలయ సిబ్బంది, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన దీవిస్ ఉద్యోగులు

భీమునిపట్నం: భీమిలి మండలం మూలకుద్దు నుంచి దీవిస్ వరకు దీవిస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మనం వనం కార్యక్రమం కింద మూలకుద్దు చిప్పాడ గ్రామా లలో వెయ్య మొక్కలు నాటి విద్యార్దుల తో కలిసి ర్యాలీ నిర్వహించారు. దీవిస్ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.ఎన్ రావు డి.జి.ఎం. వై.ఎస్ కోటేశ్వం రావు లు మాట్లాడుతూ వనం మనం కార్యక్రమం లో బాగంగా ప్రతీ విద్యార్థి తో ఒక మొక్కను నాటించే కార్యకమాన్ని చేస్తున్నామని అలాగే ఉద్యోగులంతా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని వారు సూచించారు .ఈ కార్యక్రమం లో సామాజిక సేవవిబాగం అధికారి డి,సురేష్ కుమార్,ఇసిడి అధికారులు బాలాజీ, ప్రసాద్, భద్రతాదికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు .

## సానిటేషన్ విభాగం ప్రత్యేక అధికారిగా సూర్యనారయణ

భీమునిపట్నం: భీమునిపట్నం జి.వీ.ఎం.సి. భీమిలి తగరపు వలస జోన్ సానిటేషన్ విబాగంకు ప్రత్యేక అదికారిగా ఉపాద్యాయుల వెంకట సూర్యనారాయణ బాద్యతలు చేపట్టారు. ఇది వరలో విశాఖ జి వీ,ఎం సి. లో అసిటేంట్ ప్రోజెక్ట్ అదికారిగా విదులు నిర్వహించారు. పారిశుద్యం పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటానని అలాగే మలేరియా డెంగ్యూ వంటి వ్యాదులు రాకుండా ప్రజలు పరిసరాలు పరిశుబ్రంగా వుంచుకోవాలని నీటిని నిల్వవుంచకుండా ఎప్పటికప్పుడు పరిసుబ్రపరుచు కోవాలని, ఆయన కోరారు.

# సంఘ్వీ స్వర్ణనిధి బంగారు పథకం ప్రారంభం



విశాఖపట్నం: నగరంలోని ఆశీల్‌మెట్టలోని సంఘ్వీ జ్యూయలర్స్‌లోని స్వర్ణనిధి బంగారు పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఇందులో ముఖ్య అతిధిగా వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మళ్ల అరుణ కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి శ్రావణ మాసంలో బంగారం కొనడం ఆనవాయితీగా వస్తోంది. బంగారమంటే లక్ష్మీతో సమానంగా ప్రజానీకం భావిస్తుంటారు. నవరత్న ఎస్టేట్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ , కనకదుర్గా ఆక్వా మేనేజింగ్ పార్ట్‌నర్ రమ్య జ్యోతిప్రజ్వలన చేశారు.

ఈ సందర్భంగా దీనికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలానికి పెరుగుతున్న వరద

కృష్ణా : ఎగువ పరీవాహక ప్రాజెక్టుల నుండి శ్రీశైల రిజర్వాయర్‌కు వరద నీటి ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు రిజర్వాయర్‌లో సాయంత్రానికి 885అడుగులకు గాను 869.70 అడుగులుగా రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి నిల్వ 2015.8 టీఎంసీలకు గాను 140.310 అడుగులుగా నీటి నిల్వ నమోదైంది. ఎగువ జూరాల ప్రాజెక్టు జలాశయం నుంచి విద్యుత్ ఉత్పత్తి ద్వారా 32వేల క్యూసెక్కుల నీరు, తుంగభద్ర నుండి 75126 క్యూసెక్కుల నీరు మొత్తం 171760 క్యూసెక్కుల నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుకున్నది.

# పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం



రావులపాలెం : పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు పాటు పడాలని రాష్ట్ర శాసన మండల డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఎస్.ఎమ్.సి. చైర్మన్ నందం వీర వెంకట సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన బడి ఋణం తీర్చుకుందాం కార్యక్రమానికి రెడ్డి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా పాఠశాలలో 1979-80 నుండి 1991-1992 వరకు చదివిన పూర్వ విద్యార్థులను, సిఆర్‌సి సంస్థను ఆయన అభినందించారు. 5 సంవత్సరాలు విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో స్థిరపడినా బడి ఋణం తీర్చుకునేందుకు పాఠశాలకు ఏదోచేయాలనే ధృడ సంకల్పంతో పాఠశాలలో డిజిటల్ రూమ్‌ను ఏర్పాటు చేసి తద్వారా డిజిటల్ కెమేరా, స్టీరింగ్ సిస్టమ్, ఐరన్ షట్టర్స్, రూములు ప్లాస్టర్‌ఆఫ్ పారిస్‌సీలింగ్ ఏర్పాటు చేసి బడి ఋణం తీర్చుకునే కార్యక్రమంలో భాగస్వాములయ్యారన్నారు. అలాగే ప్రతి పూర్వవిద్యార్థి తాను విద్యనభ్యసించిన పాఠశాలను మర్చిపోకుండా వీరిని ఆదర్శంగా తసుకొని పాఠశాల అభివృద్ధికి మరింత కృషి చేయాలని తెలిపారు. 2017-18 సం॥రం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూటికి నూరు ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిన ప్రసంసా పత్రాలను స్కూలు ప్రధానోపాధ్యాయుల సుబ్బరాజుకు అందజేసారు.

ఈ సందర్భముగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఈ విద్యాలయంలో విద్యను అభ్యసించి వివిద రంగాల్లో స్థిరపడి పాఠశాల అభివృద్ధికి పాటుపడడం ఎంతో ఆనంద దాయకంగా ఉందని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జూనియర్, డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, మాజీ సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, చిర్ల కనికిరెడ్డి, పడాల రామకృష్ణారెడ్డి, కుడుపూడి నాగభూషణం, తహశీల్దారు వెంకటేశ్వరరాజు, పూర్వ విద్యార్థులు, గ్రామపెద్దలు, ఆద్యాపక, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూగ చెవిటి వారికి డ్రైవింగ్ లైసెన్సులు జాగ్రత్తలు




విశాఖపట్నం: కేంద్ర రోడ్డు రవాణా శాఖ జారీ చేసిన మార్గదర్శకాల ఆధారంగా మూగ చెవిటి వారికి లైసెన్సులు జారీచేసే ప్రక్రియ చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా విశాఖపట్నం డెప్ అండ్ డంబ్ అసోసియేషన్ వారి సహకారంతో రహదారి భద్రతకు సంబంధించిన అనేక అంశాలపై వీరికి ప్రత్యేక సహాయకుల సహకారంతో శిక్షణ ఇవ్వడం జరిగింది. వారందరికీ లెర్నర్ లైసెన్సుల పరీక్ష పెట్టి ఉతీర్ణులైన వారికి డ్రైవింగ్ పరీక్ష పూర్తిస్థాయిలో ఉత్తీర్ణులైన వారికి లైసెన్సులు మంజూరుచేయబడినవి వారి వద్ద నుండి ఒక అఫిడేవిట్ తీసుకొని లైసెన్సులు మంజూరుచేయడం జరిగింది. డ్రైవర్ వినికిడి సమస్య కలిగినవా 'డ్రైవర్ ఈజ్ హియరింగ్ ఇంపైర్డ్' అనే స్లోగన్‌తో ప్రత్యేక గుర్తు కలిగిన స్టికర్లు అంటించుకోవసినదిగా కోరడమైనది.

ఈ స్టికర్లు కూడా రవాణా శాఖ తయారు చేసి ఇవ్వడమైనది

ద్విచక్ర వాహనమైతే

వెనుకభాగంవైపు 4 అంగుళాల ఎత్తు మరియు 3.5 అంగుళాల వెడల్పు కలిగిన స్టికర్లు

ముందు భాగంవైపు 3 అంగళాల పొడుగు మరియు 2.5 అంగుళాల వెడల్పు కలిగిన స్టికర్లు

మూడు / నాలుగు చక్రముల వాహనాలు అయితే

వెనుకభాగంవైపు 6 అంగుళాల ఎత్తు మరియు 5 అంగుళాల వెడల్పు కలిగిన స్టికర్లు

ముందు భాగంవైపు 5 అంగళాల పొడుగు మరియు 4 అంగుళాల వెడల్పు కలిగిన స్టికర్లు అంటించబడినవి.

ఇతర వాహనములు నడుపు డ్రైవర్లు మరియు రహదారి వినియోగదారులకు రవాణాశాఖ విన్నవించుకొనునది ఏమనగా ఈ గుర్తులతోటి స్టికర్లను కలిగినవారు వినికిడి సమస్య కలిగినవారుగా గుర్తించి వారి ముందు వెనుక వాహనాలు నడిపినపుడు జాగ్రత్త వహించవలసిందిగా ఉప రవాణా కమీషనర్ ఒక ప్రకటనలో కోరడమైనది.




# అవయవధాన దినోత్సవం సందర్భంగా మైక్యూర్ ఆసుపత్రిచే అవగాహనా కార్యక్రమాలు

విశాఖపట్నం : అవయవధాన దినోత్సవం సంధర్భంగా మైక్యూర్ ఆసుపత్రి , విశాఖపట్నం వారు బీచ్ రోడ్డులో అవయవ దానముల గూర్చి ప్రజలకు అవగాహనను కల్గించడానికి విస్తృత ర్యాలీని నిర్వహించారు. దీని తదనంతరం మైక్యూర్ ఆసుపత్రి నందుమహా సదస్సును ఏర్పరిచి ఇటీవల అవయవదానములు చేసిన పలువురి దాతల కుటుంబీకులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ పి. .శ్రీరామ్ నవీన్ గారు మాట్లాడుతూ అవయవదాన ప్రాముఖ్యతగురించి ప్రజలకు అవగాహన కలిపించుటకు మరియు ప్రోత్సాహించుటకు ప్రతి సంవత్సరం ఆగష్టు 13 న జరుపుకునే ఈ దినోత్సవమునకు మంచి స్పంధన కలుగుతునప్పటికి మన భారతదేశం పాశ్చాత్య దేశాలతో పోల్చుకుంటే ఇంకా వెనుకబడి ఉన్నామని దీనిపై ప్రతీ ఒక్కరిలో మరింత చైతన్యం కలగాలని పిలుపునిచ్చారు. ఒక్కో అవయవ దాత సుమారు ఎనిమిది మందికి తన అవయవాలను దానం చేసే అవకాశం ఉందని ఇందులో ప్రధమంగా, గుండె , కిడ్నీ , కాలేయము, ఊపిరితిత్తులు, పాంక్రియాస్, కళ్ళు , చర్మ టిష్యూ , రక్త నాడులు మొదలగున్నవి అని తెలిపారు. ఆరోగ్య కుటుంబీకులు తన సొంతవారికి( వ్యాధిగ్రస్తులకు ) అవయవదానం చేసే ప్రక్రియని లైవ్ రిలేటెడ్ డొనేషన్ అని; అలా కాని పక్షం లో గవర్నమెంట్ నిభందనల ప్రకారము ముందస్తుగా నమోదు చేయించుకున్న వ్యాధిగ్రస్తులకుఅవయవములు లభించే ప్రక్రియను కేడవేర్ ఆర్గాన్ డొనేషన్ అని పులుస్తారన్నారు; అయితే కేడవేర్ ప్రధానంగా బ్రైన్ డెత్ / అవయవదాతల ద్వారా జరుగునని తెలియచేశారు . ఇది ఇలా ఉండగా ప్రస్తుతము మన దేశంలో అవయవమార్పిడిచేయగల నిష్ణాతులైన వైద్యులు, వైద్య పరికరాలు ఉన్నప్పటికి కేవలం మన భారతదేశంలోనే యాడాదికి సుమారు అయిదు లక్షలకు పైగా వ్యాధిగ్రస్థులు అవయవదాతల కొరత కారణంగా మృతి చెందుతున్నారని విచారణ వ్యక్తం చేశారు. కేవలము 3 శాతం మందికి సరిపడ అవయదాతల ద్వారా సేకరించబడ్డ అవయవాలు మనకి ప్రస్తుతము అందుబాటులో ఉన్నాయని దీనికి కారణము, సమాజంలో గల మూడనమ్మకాలు , అజ్ఞానము మరియు అవగాహన రాహిత్యము అని తెలుపుతూ మన సర్కారు వారు ప్రజలకు చైతన్య పరిచే మరిన్ని నూతన కార్యక్రమాలు చేపట్టాలని అందుకు మైక్యూర్ ఆసుపత్రి తమ వంతు ఎటువంటి అవగాహన కర్యక్రమాలు చేపట్టడానికైనా సిద్ధముగా ఉంటారని తెలియజేసారు. ఈ కార్యక్రములో మైక్యూర్ ఆసుపత్రి ప్రతినిధులు శ్రీ మహేష్ దెగ్లూర్కర్ గారు , శ్రీమతి పద్మజ , ప్రజలు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మోసకారి చంద్రబాబు

## - టీడీపీ ఆలీబాబా దొంగల పార్టీ- ప్రజా సంకల్పయాత్ర చరిత్రలో నిలిచిపోతుంది
## - వైకాపా రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడు విజయ్ చందర్




విశాఖపట్నం : ముఖ్యమంత్రి చంద్రబాబు మోసకారి అని, ఆయన హయాంలో రాష్ట్ర ప్రజలను వంచించారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులు విజయ్ చందర్ ఆరోపించారు. మద్దిలపాలెంలో గల పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమలు శక్యం కాని హామీలను ఇచ్చి చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అన్నారు. టీడీపీ అలీబాబా దొంగల పార్టీ అని అభివర్ణించారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి స్వలాభమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని విమర్శించారు. తాను బస్సులో ప్రచారం చేయగా అనేక మంది తమకి అనుకూలంగా అభిప్రాయాలను వెల్లడించారన్నారు. డ్వాక్రా రుణమాఫీ చేస్తానని చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, అయితే వాటిని నెరవేర్చకుండా ఆయన మోసం చేశారని పలువురు మహిళలు తెలిపారన్నారు. ఈ సారి ఎన్నికల్లో తాము కూడా చంద్రబాబును అలానే మోసం చేస్తామని మహిళలు చెప్పారని విజయ్ చందర్ తెలిపారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన చరిత్రలో నిలుస్తుందని వ్యాఖ్యానించారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చేసే మోసాలు మితిమీరిపోతున్నాయని, ఆయనని నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు తహతహలాడుతున్నారని అన్నారు. రాష్ట్ర విభజన ద్వారా ఏపీ ప్రజలు నష్టపోయారని వెల్లడించారు. బ్రిటీషర్లను ఎదిరించిన చరిత్ర తెలుగు జాతిదని అని చెప్పారు. చంద్రబాబు మోసాలను గమనించి అదే రీతిన దెబ్బ కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు.

**ప్రజా సంకల్ప యాత్ర చరిత్రలో నిలిచిపోతుంది...**

రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు, టీడీపీ వైఫల్యాలను ఎండగట్టేందుకు యువనేత జగన్ చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఇడుపులపాయ నుంచి శ్రీకాకుళం వరకు చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర రేపు విశాఖలో అడుగుపెడుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంకల్పయాత్రకు విశేష స్పందన లభిస్తోందని, విశాఖ ప్రజలు కూడా జగన్ రాకకోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాష్ట్ర బాగోగు కోసం, ప్రజా సంక్షేమ కోసం జగన్ చేపట్టిన యాత్రను విజయవంతం చేయాలని విజయ చందర్ కోరారు. ఈ విలేకరుల సమావేశంలో వైసీపీ రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి జొన్నల శ్రీనివాస రెడ్డి, నగర ప్రచార కమిటీ అధ్యక్షడు బర్కత్ ఆలీ, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి బి.ఎన్.వి.రామకృష్ణరాజు, నాగజగదీశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు సిరిపురపు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ప్రయాణికులకు శుభవార్త!

### పంద్రాగస్టు నుంచి కొత్తవేళలు
### ఆలస్యంగా నడిచినా సరియైన టైముకు గమ్యస్థానానికి..

దిల్లీ : రైల్వే ప్రయాణికులకు శుభవార్త. ఇకపై రైళ్లు ఆలస్యంగా నడిచినా.. సమయానికి గమ్యస్థానం చేరుకోనున్నాయి. రైలు వేళల కొత్త కాల పట్టికను రైల్వే శాఖ పంద్రాగస్టు నుంచి అమలు చేయనుంది. ఈ ఏడాది 30 శాతం రైళ్లు ఆలస్యంగా నడవడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఆలస్యమైన సమయాన్ని అధిగమించేందుకు సాధారణ సూచిత వేగంతో రైళ్లను నడిపేందుకు డ్రైవర్లకు ఆదేశాలు ఇవ్వనున్నారు. సాధారణంగా మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఎంపీఎస్ గంటకు 110 కిలోమీటర్లు అయినప్పటికీ.. డ్రైవర్లు మాత్రం 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో నడుపుతారు. రాజధాని, శతాబ్ది రైళ్లు ఎంపీఎస్ గంటకు 130 కిలోమీటర్లు అయినప్పటికీ.. 80 లేదా 90 కిలోమీటర్ల వేగంతో నడుపుతారు. రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నప్పుడు కూడా సాధారణ వేగంతో వెళితే గమ్యస్థానాన్ని చేరుకోవడం మరింత ఆలస్యమవుతోంది. ఈ పరిస్థితిని నివారించేందుకు అనుమతించిన గరిష్ఠ వేగం ఎంపీఎస్‌ను మించకుండా సాధారణ సూచిత వేగంతో రైళ్లు నడిపేలా రైల్వే శాఖ డ్రైవర్లకు ఆదేశాలు ఇవ్వనుంది. ఎంపీఎస్ గంటకు 110 కిలోమీటర్లు అయితే సాధారణ సూచిత వేగం 105 కిలోమీటర్లు. అనుమతించిన గరిష్ఠవేగం ఎంపీఎస్ గంటకు 120 కిలోమీటర్లు అయితే సాధారణ సూచిత వేగం 115 కిలోమీటర్లుగా ప్రతిపాదించనుంది.

### అన్న ప్రతిష్ట దెబ్బతీసేందుకు
# బాబు కుట్రలు పన్నుతున్నారు

హైదరాబాద్: వైఎస్ జగన్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్రలు పన్నుతున్నారని వైకాపా ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. రాజకీయంగా వైఎస్ జగన్‌ను ఎదుర్కోలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. జగన్ పాదయాత్ర చంద్రబాబు అవినీతిపై దండయాత్రలా సాగుతోందని భూమన పేర్కొన్నారు. భవిష్యత్ ప్రభుత్వాలు చంద్రబాబు సంస్థలపై విచారణ జరపుతాయని ఆయన స్పష్టం చేశారు. హెరిటేజ్ సంస్థ ఆదాయ వ్యవహారాలపై చంద్రబాబు విచారణకు సిద్ధం కావాలన్నారు. చంద్రబాబు అవినీతి గురించి ఆయన తోడల్లుడు దగ్గుబాటి పుస్తకం రాశారని తెలిపారు.

# భారీగా పతనమైన రూపాయి



ముంబయి: నేడు రూపాయి విలువ భారీగా పతనమైంది. ట్రేడింగ్ ప్రారంభంలోనే జీవనకాల కనిష్ఠానికి చేరింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.69.62 పైసలకు దిగజారిపోయింది. ఏకంగా 78 పైసలు పతనమైంది. డాలరుతో పోలిస్తే టర్కీ కరెన్సీ టర్కీష్ లిరా ఘోరంగా పతనం కావడం మన రూపాయి పైనా ప్రభావం చూపింది. అమెరికాతో టర్కీకి విభేధాలతో నేపథ్యంలో టర్కీ కరెన్సీ టిర్కీష్ లిరా 45శాతం పడిపోయింది. పెట్టుబడి దారులు సురక్షితంగా ఉండేందుకు అమెరికా డాలరుకు ప్రాధాన్యం ఇస్తుండడంతో రూపాయితో పాటు ఇతర దేశాల కరెన్సీ విలువలు బలహీనపడుతున్నాయని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

రూపాయి జులై 20న అత్యంత తక్కువగా రూ.69.13 వద్ద ట్రేడయ్యింది. కాగా ఈరోజు అంతకంటే నష్టపోయి ఓ దశలో డాలరుతో రూపాయి మారకం విలువ రూ.69.62 పైసలకు వచ్చింది. శుక్రవారం డాలరుతో పోలిస్తే రూ.68.84 వద్ద ముగిసింది. రూపాయి భారీగా పతనమవడంతో భారత రిజర్వు బ్యాంకు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. రూపాయి విలువ పడిపోకుండా తగిన చర్యలు తీసుకునేందుకు ఆర్బీఐ ప్రయత్నిస్తోందని ఓ సీనియర్ డీలర్ వెల్లడించారు. రూపాయి విలువ డాలరుతో పోలిస్తే రూ.69.80 అయ్యే అవకాశం కూడా ఉందని భావిస్తున్నారు. రూపాయ ప్రభావంతో స్టాక్ మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. బ్యాంకులు, ఆటో, ఇంధన, లోహ రంగ షేర్లు నష్టపోవడంతో సూచీలు భారీ నష్టాలను మూటగట్టుకుంటున్నాయి. ఉదయం 12.15 సమయానికి సెన్సెక్స్ 167 పాయింట్ల నష్టంతో 37702 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 47 పాయింట్ల నష్టంతో 11382 పాయింట్ల వద్ద కొనసాగుతోంది.

# ముంచెత్తిన వరదలు... 774 మంది మృతి

న్యూఢిల్లీ: ఈ వర్షాకాలంలో ఇంతవరకూ ఏడు రాష్ట్రాలకు చెందిన 774 మంది వర్షాలు, వరదల కారణంగా మృత్యువాత పడినట్టు హోం మంత్రిత్వ శాఖ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. హోం మంత్రిత్వ శాఖకు చెదిన నేషనల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ (ఎన్‌ఈఆర్‌సీ) సమాచారం ప్రకారం, కేరళలో అత్యధికంగా 187 మంది ప్రాణాలు కోల్పోగా, ఉత్తరప్రదేశ్‌లో 171 మంది, పశ్చిమబెంగాల్‌లో 170, మహారాష్ట్రలో 139 మంది మృతి చెందారు. గుజరాత్‌లో 52 మంది, అసోంలో 45 మంది, నాగాలాండ్‌లో 8 మంది మృతి చెందారు.

వర్షాలు, వరదలతో 27 మంది జాడ తెలియకుండా పోగా, వీరిలో కేరళకు చెందిన 22 మంది, పశ్చిమబెంగాల్‌కు చెందిన ఐదుగురు ఉన్నారు. మరో 245 మంది వర్షాల కారణంగా గాయపడ్డారు. మహారాష్ట్రలోని 26 జిల్లాలు, అసోంలో 23 జిల్లాలు, పశ్చిమబెంగాల్‌లో 22, కేరళలో 14 జిల్లాలు, ఉత్తరప్రదేశ్‌లో 12, నాగాలాండ్‌లో 11, గుజరాత్‌లో 10 జిల్లాలు వరదలు, వర్షాల బారిన పడ్డాయి. అసోంలో 27,552 హెక్టార్లలో పంట నష్టపోయింది. అసోంలో 15 ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి.



### ఐఎన్ఎస్ సహ్యాద్రి
# ఫిజి దేశ సందర్శన

ఐఎన్ఎస్ సహ్యాద్రి రిపబ్లిక్ ఆఫ్ ఫిజిను సందర్శించనుంది. హవాయిలో జరిగిన రిమ్‌పాక్ 2018 తర్వాత సహాద్రి మూడు రోజులపాటు ఫిజిను సందర్శిస్తుంది.

ఈ సందర్భంగా ఫిజి - భారత్ దేశాల మధ్య నావికా సంబంధాలను మరింత బలపరచనుంది. 14న బహిరంగ ప్రదర్శన ఉంది.

15న 72వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సహ్యాద్రి జరుపుకోనుంది.

# అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని 128వ జయంతి వేడుకలు ఫల, పుష్పసేవ

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి 128వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శ్రావణ శుద్ధ విధియ సోమవారం తెల్లవారుజామున 3 గం.లకు శ్రీ స్వామివారి, అమ్మవార్లకు మహన్యాసపూర్వక పంచామృత అభిషేకము నిర్వహించారు. స్వామివారి జయంతిని పురష్కరించుకొని ఆలయాన్ని వివిధ రకాలైన పుష్పమాలికలతో సర్వాంగ సుందరంగా అలకరించారు.

అదేవిధంగా శ్రీ స్వామివారి 128వ జయంతిని పురష్కరించుకొని ఆలయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా శ్రీ స్వామివారి, అమ్మవార్ల ఫల,పుష్పసేవ కార్యక్రమం అత్యంత వైభవంగా సోమవారం సాయంత్రం 6గం.ల నుండి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మండపం నందు మొట్ట మొదటి సారిగా తిరుమల తరహాలో వివిధ రకాల పండ్లు,వివిధ రకాల పుష్పాలరంకణ మద్య ఫల పుష్ప సేవ నిర్వహించారు.ఈ యొక్క అద్భుతమైన దృష్యాన్ని తిలకించుటకు రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.రాత్రి 7-30 ని.ల నుండి దర్బారుసేవ కార్యక్రమం, పంచహారతులు,నీరాజన మంత్రపుష్పములు,కైవారములు,చతుర్వేద స్వస్తి,మంగళాశాసనం అనంతరం భక్తులకు భక్తులకు శ్రీ స్వామివారి ప్రసాదము పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర,చైర్మెన్ ఐవి.రోహిత్,పాలకమండలి సభ్యులు,ఏసి.ఈరంకి.జగన్నాధరావు,పిఆర్వో తులా.రాముడు, ఏఈవో వైయస్ఆర్ మూర్తి,సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్, పోల్నాటి. లక్ష్మీనారాయణ,ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఇంత అద్భుతంగాఫల,పుష్పసేవను తీర్చి దిద్దిన



దేవస్థానం పిఆర్ఓ తులా.రాముడును పలువురు అభినందించారు.

చదవండి
చదివించండి
**విజయభాను**

**LOANS / లోన్స్**
**HAPPY HOMES**
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
**94902 33750**

# ఘనంగా లెఫ్ట్‌హ్యాండర్స్ డే వేడుకలు

## - నవంబర్ 13న లెఫ్ట్‌హ్యాండర్ చిల్డ్రన్స్ మీట్ - సాగరతీరంలో లెఫ్ట్‌హ్యాండర్స్ వాక్
## - వుడా మాజీ చైర్మన్ ఎస్ఎ రెహ్మాన్



విశాఖపట్నం : వైజాగ్ లెఫ్ట్‌హ్యాండర్స్ క్లబ్ అధ్వర్యంలో ఇంటర్నేషనల్ లెఫ్ట్‌హ్యాండర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ద్వారకానగర్‌లోని బుధిల్ పార్కులో సోమవారం సాయంత్రం జరిగిన వేడుకలకు వుడా మాజీ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, వైజాగ్ లెఫ్ట్‌హ్యాండర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎస్ ఎ రెహ్మాన్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ ఎ రెహ్మాన్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడంలో ఎడం చేతివాటందారుల క్లబ్ ముందు వుండాలని పిలుపునిచ్చారు. నవంబర్ 13న లెఫ్ట్‌హ్యాండర్స్ చిల్డ్రన్స్ మీట్ నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ మీట్‌కు ప్రతి లెఫ్ట్‌హ్యాండర్ తనతో పాటు ఐదుగురు లెఫ్ట్‌హ్యాండర్స్ ను తీసుకురావాలని కోరారు. విశాఖ సాగర తీరంలో త్వరలోనే లెఫ్ట్‌హ్యాండర్స్ వాక్ నిర్వహించనున్నట్టు చెప్పారు. జిల్లా స్థాయిలో పదోవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించే లెఫ్ట్ హ్యాండర్స్ విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించనున్నట్టు పకటించారు. విద్యతో పాటు ఉపాధిరంగంలో కూడా చేయూత అందిస్తామని స్పష్టం చేశారు.

వైజాగ్ లెఫ్ట్‌హ్యాండర్స్ క్లబ్ అధ్యక్షురాలు , ఎయు ప్రొఫెసర్ రత్నకుమారి మాట్లాడుతూ ప్రతి 100 మందిలో 10 మంది ఎడమ వాటం కలవారేనన్నారు. వివిధ రంగాల్లో వున్న లెఫ్టండర్స్ కలియక వారి మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తుందన్నారు. సమాజాభివృద్దిలో లెఫ్ట్ హ్యాండర్స్ భాగస్వామ్యలు అవుతారన్నారు. వైజాగ్ లెఫ్ట్‌హ్యాండర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇరోతి ఈశ్వరావు మాట్లాడుతూ లెఫ్ట్‌హ్యాండర్స్ క్లబ్‌లో ఎక్కువ మంది చేరేందుకు వీలుగా లెఫ్ట్ హ్యాండర్స్ క్లబ్ వైజాగ్ ఫేస్‌బుక్‌ను ఏర్పాటు చేశామని ఫేస్‌బుక్ ద్వారా క్లబ్‌లో చేరవచ్చునని చెప్పారు. మదర్‌థెరిస్సా, మహాత్మ గాంధీ, బబామా, నరేంద్ర మోడీ, అమితాబ్, అభిషేక్ బచ్చన్ , సచిన్ టెండూల్కర్ వంటి గొప్పవారు లెఫ్ట్ హ్యాండర్స్ కావడం గర్వకారణమన్నారు. విశాఖకే పేరు తెచ్చే విధంగా వైజాగ్ లెఫ్ట్ హ్యాండర్స్ క్లబ్ పనిచేస్తుందన్నారు.

అనంతరం విశాఖ జిల్లా లైంగిక వేధింపు నిరోధక కమిటీ చైర్‌పర్సన్‌గా నియామకమైన క్లబ్ అధ్యక్షురాలు రత్నకుమారిని, క్లబ్ గౌరవ అధ్యక్షుడు ఎస్ఎ రెహ్మాన్ కు క్లబ్ సభ్యులు అత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు , నాగబోయిన నాగేశ్వరావు,అనిల్, ఇరోతిశశి, పర్వీనా, సతివాడ శ్రీకాంత్, లక్ష్మణ్, బొబ్బరి ప్రసాద్ తదితర్లు పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com